మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శనివారం
21-09-2024
వెల. రూ.5
• సంపుటి : 8 • సంచిక: 271
పేజీలు : 8

Hyderabad | Karimnagar | Nizamabad | Nallagonda | Mahaboobnagar | Warangal | Khammam | Amaravathi | Tirupathi | Kurnool | Eluru | Visakhapatnam | Ananthapuramu | Kadapa

దేశంలో పుణ్యక్షేత్రాల పవిత్రతను కాపాడాలి

లడ్డూ కల్తీ ప్రతి భక్తుడినీ బాధపెడుతుంది

తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీపై స్పందించిన రాహుల్ గాంధీ

7

హైడ్రాకు పవర్

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ అంచనా వ్యయం 4,637 కోట్లకు

ట్రిపుల్‌ఆర్ దక్షిణ భాగం అలైన్మెంట్ ఖరారుకు కమిటీ

తెలుగు వర్సిటీకి సురవరం, మహిళా వర్సిటీకి ఐలమ్మ,

హ్యాండ్లూమ్ సంస్థకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు

8 కొత్త మెడికల్ కాలేజీలకు 3వేల పోస్టుల మంజూరు

ఈ ఖరీఫ్ సీజన్ నుంచే సన్నాలకు రూ.500 బోనస్

క్యాబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు

వివరాలు 2లో :

వాల్టా, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ చట్టాల అధికారాలు

169 మంది అధికారులు, 946 మంది సిబ్బంది

ఓఆర్ఆర్ లోపలి కోర్ ఏరియా అంతా హైడ్రా పరిధిలోకి

ప్రభుత్వ స్థలాలు, చెరువుల పరిరక్షణ బాధ్యత దానిదే

అబద్ధం, ద్రోహం.. కాంగ్రెస్ లక్షణాలు

కాంగ్రెస్‌ను తుక్డే తుక్డే గ్యాంగ్ నడిపించేది

'విద్వేష దెయ్యం' ఆ పార్టీలో ప్రవేశించింది

తెలంగాణ సమాజానికీ ఆ పార్టీ ద్రోహం

విదేశాల్లో భారత పరువు తీస్తున్న కాంగ్రెస్..

రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై మోదీ నిప్పులు

మహారాష్ట్ర వార్ధాలో ప్రధాని ఘాటు విమర్శలు

ముంబయి, సెప్టెంబర్ 20 : కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం, నిజాయతీ లేకపోవడం అని ప్రధాని నరేంద్రమోదీ ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ నిప్పులు చెరిగారు. ఆ పార్టీని తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సలైట్లే నడిపిస్తున్నారని, వీరంతా అత్యంత అవినీతిపరులని, విభజనవాదులని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 138 ఏళ్ల వయసున్న కాంగ్రెస్ పార్టీ చివరకు గణపతిని పూజించినా ద్వేషిస్తోందన్నారు. 'ఈ రోజు మీరు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ.. నాడు మహాత్మాగాంధీ వంటి గొప్ప నాయకులు కలిసి నడిచిన పార్టీ కాదు' అని వ్యాఖ్యానించారు. 'పీఎం విశ్వకర్మ' పథకాన్ని ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా శుక్రవారం మహారాష్ట్రలోని వార్ధాలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'కాంగ్రెస్‌లోకి విద్వేషమనే దెయ్యం ప్రవేశించింది. ఆ పార్టీలో దేశ భక్తి అనే ఆత్మ నశించిపోయింది. విదేశాల్లో మాట్లాడుతున్న ఆ పార్టీ నాయకులు (రాహుల్‌గాంధీ పేరు ప్రస్తావించకుండా) మిగతా 7లో...



చొరబాటుదారులను ఉపేక్షించం

అవినీతి ప్రభుత్వాలకు అడ్డుకట్ట వేస్తాం : అమిత్ షా

రైతులు, స్థానికంగా ఉపాధి కల్పించే ప్రభుత్వానికి మద్దతివ్వాలి

రైతులకు దన్నుగా మోదీ ప్రభుత్వం

కేంద్ర హోం అమిత్ షా

వివరాలు 7లో..

ఇజ్రాయెల్‌పై 140 రాకెట్లతో దాడి!

లెబనాన్‌లో దాడులకు ప్రతిగానే: హిజ్బుల్లా

ఇజ్రాయెల్ దాడుల్లో హిజ్బుల్లా కమాండర్ మృతి

సింగరేణి కార్మికులకు దసరా బోనాంజ

దసరా కానుకగా 33 శాతం లాభాలు

ప్రకటించిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి

2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం నికర లాభాలు రూ.4701 కోట్లు

ఇందులో రూ.2,412 కోట్లలో 33 శాతం (796 కోట్లు) లాభాల బోనస్‌గా ప్రకటన

సగటున ఒక్కో కార్మికుడికి ఒక లక్ష 90 వేల రూపాయల బోనస్

తొలిసారిగా పొరుగు సేవల సిబ్బందికి బోనస్ చెల్లింపునకు నిర్ణయం

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబరు 20 (మనంప్రతినిధి) : దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు తీపి కబురు తెలిపింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24) సింగరేణి సాధించిన 4701కోట్ల రూపాయల లాభాలలో సంస్థ వ్యాపార విస్తరణ ప్రణాళికల కోసం రూ.2,289 కోట్ల కేటాయించగా, మిగిలిన 2412 కోట్ల రూపాయలపై 33 శాతాన్ని లాభాల వాటా బోనస్‌గా కార్మికులకు చెల్లించనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. శుక్రవారం రాష్ట్ర మంత్రిమండలి సభ్యులతో కలిసి సచివాలయంలో మిగతా 2లో...

హైడ్రా బుల్‌డోజర్లకు పెరిగిన స్పీడ్

సుచిత్రలో నాలా ఆక్రమణ కూల్చివేత

హుస్సేన్ సాగర్ ఆక్రమణలపై తదుపరి దృష్టి

హుస్సేన్ సాగర్ చుట్టూ కట్టడాలపై ఫిర్యాదులు

జలవిహార్ చట్టబద్ధంగానే ఉంది: డైరెక్టర్

వివరాలు 2లో..

ఓటుకు నోటు కేసు.. బదిలీ కుదరదు

ఊహాజనిత అంశాలతో పిటిషన్ దాఖలు

కేసు వివరాలను రేవంత్‌కు రిపోర్ట్ చేయొద్దు

ఏసీబీకి ఆదేశాలు ఇచ్చిన సుప్రీం ధర్మాసనం

వివరాలు 7లో..

మీపైనే భారతీయ పోలీసింగ్ ఆధారపడి వుంది

సైబర్ క్రైమ్ పెను సవాల్‌గా మారింది

ఉగ్రవాదులు, సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా ఉండాలి

ఐపీఎస్ పాసింగ్ ఔట్ పెరేడ్ కార్యక్రమంలో కేంద్రమంత్రి నిత్యానందరాయ్

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): భారతీయ పోలీసింగ్ భవిష్యత్ మీ పైన ఆధారపడి ఉందని యువ ఐపిఎస్‌లతో కేంద్రమంత్రి నిత్యానందరాయ్ అన్నారు. సైబర్ క్రైమ్ పెను సవాల్‌గా మారిందని కేంద్ర మంత్రి అన్నారు. ఉగ్రవాదులు, సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా ఉండాలన్నారు. ఉగ్రవాదులు, సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా ఉండాలన్నారు. డిజిటల్ యుగంలో టెక్నాలజీతో అప్డేట్ అవుతూ ఉండాలన్నారు. రోజురోజుకు పెరుగుతున్న సైబర్ క్రైమ్‌ను కట్టడి చేయడానికి కృషి మిగతా 2లో...

ఇది క్షమించరాని నేరం

లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు

సీబీఐ విచారణ జరగాలి

బాధ్యులపై కఠిన చర్యలకు డిమాండ్

ఏపీ సీఎంకు కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖ

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇది క్షమించరాని నేరమని.. దీనిపై సీబీఐ దర్యాప్తు జరిపించాలన్నారు. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. తిరుమల లడ్డూ మిగతా 2లో...

పెండింగ్ ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తాం

ఎస్ఎల్‌బిసి టన్నెల్ పనులను వేగవంతం చేస్తాం

ప్రతినెల ప్రాజెక్టు కోసం రూ.14 కోట్లు నిధులు

గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పెండింగ్ ప్రాజెక్టుల అంచనా వ్యయం పెరిగింది

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

టన్నెల్ పనులకు రూ.4,400 కోట్లు పెంచి క్యాబినెట్‌లో మంజూరు చేస్తాం: మంత్రి ఉత్తమ్

ద్వారానే శాశ్వత నీటి పరిష్కారం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

సమీక్షలు పాల్గొన్న ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు

వివరాలు 6లో

మనం

హైడ్రాకు పవర్

హైదరాబాద్, సెప్టెంబరు 20 (మనం న్యూస్): హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్, అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)కి రాష్ట్ర ప్రభుత్వం విశేషాధికారాలు కల్పించింది. ఇందుకు సంబంధించి ఒకటి రెండు రోజుల్లో ఆర్డినెన్స్ జారీ చేయాలని తీర్మానించింది. ఔటర్ రింగు రోడ్డు లోపల ఉన్న కోర్ ఏరియా మొత్తాన్ని హైడ్రా పరిధిలోకి తెచ్చింది. ఈ ఏరియాలోని 27 మునిసిపాలిటీలు, 51 గ్రామ పంచాయతీలపై వివిధ శాఖలు, విభాగాలకు ఉన్న అధికారాలు, హక్కులు, స్వేచ్ఛను హైడ్రాకు కల్పిస్తూ రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జరిగింది. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన సమావేశం దాదాపు మూడు గంటలపాటు కొనసాగింది. ఈ సమావేశంలో హైడ్రాకు అధికారాలు కల్పించడంతోపాటు అదనంగా అధికారులు, సిబ్బందిని డిప్యుటేషన్‌పై ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. దీంతోపాటు హైదరాబాద్లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును సురవరం ప్రతాపరెడ్డి యూనివర్సిటీగా మార్చాలని నిర్ణయించారు. కోఠిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరును, రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. వీటితోపాటు రాష్ట్రంలో కొత్తగా అనుమతి పొందిన 8 మెడికల్ కాలేజీలకు 3వేల పైచిలుకు బోధన, బోధనేతర పోస్టులను మంజూరు చేయాలని, ఎస్ఎల్బీసీ టన్నెల్ నిర్మాణ అంచనా వ్యయాన్ని రూ.4,637 కోట్లకు పెంచాలని, సన్న వడ్లకు రూ.500 బోనస్‌ను ఈ ఖరీఫ్ సీజన్ నుంచే ఇవ్వాలని, తెల్ల రేషన్‌కార్డులను అక్టోబరు నుంచి జారీ చేయాలని నిర్ణయించారు. క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీడియాకు వివరించారు.

అన్ని శాఖల అధికారాలు హైడ్రాకు..!

మంత్రులు వెల్లడించిన వివరాల ప్రకారం.. హైడ్రాను మరింత బలోపేతం చేయాలని క్యాబినెట్ తీర్మానించింది. వాల్టా చట్టం అధికారాలను అప్పగించడంతోపాటు హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, మెట్రో వాటర్ బోర్డుకు ఇప్పుడున్న అధికారాలను హైడ్రా కమిషనర్‌కు అప్పగించాలని నిర్ణయించారు. ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్) లోపల ఉన్న కోర్ ఏరియాలోని ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు, నాలాల ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను పరిరక్షించే బాధ్యత ఇకమీదట హైడ్రాపై ఉంటుంది. అంటే.. మునిసిపాలిటీలు, కార్పొరేషన్లు, వివిధ శాఖలకు ఉండే అధికారాలన్నీ హైడ్రాకు ఉంటాయి. ఓఆర్ఆర్ లోపలి కోర్ అర్బన్ రీజియన్లో జీహెచ్ఎంసీతోపాటు స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీల్లోనూ హైడ్రా కమిషనర్‌కు అధికారాలు కల్పించేలా చట్ట సవరణ చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది.

కోర్ అర్బన్ సిటీలోని చెరువులు, కుంటలు ఆక్రమణకు గురికాకుండా సీసీ కెమెరాలతో నిఘా పెట్టి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్కు అనుసంధానం చేయాలని నిర్ణయించారు. ఇక హైడ్రాకు 169 మంది అధికారులు, 946 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వివిధ శాఖల నుంచి డిప్యుటేషన్‌పై పంపాలని తీర్మానించారు. దీంతోపాటు శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) టన్నెల్ తవ్వకానికి అంచనా వ్యయాన్ని రూ.4,637 కోట్లకు పెంచుతూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సవరణ అంచనాలకు ఆమోదం తెలిపింది. టన్నెల్ ద్వారా శ్రీశైలం ప్రాజెక్టు 826 అడుగుల డెడ్ స్టోరేజీ నుంచి ప్రతి రోజూ 4వేల క్యూసెక్కులు, సంవత్సరానికి 30 టీఎంసీల నీరు ఎస్ఎల్‌బీసీకి వస్తుంది. ఇక డిండి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు, ఫారెస్ట్ క్లియరెన్స్‌లను త్వరితగతిన పొందాలని, ఈ పనుల కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని నిర్ణయించారు.

మంత్రివర్గం తీసుకున్న ఇతర నిర్ణయాలు..

కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టనున్న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్‌లో ఈసారి తరగతులను తెలుగు యూనివర్సిటీలోని తాత్కాలిక భవనంలో ప్రారంభించాలని నిర్ణయం. ఒక్కో విద్యార్థికి ప్రతి నెలా రూ.2,500 చొప్పున స్కాలర్షిప్ మంజూరు.

రీజినల్ రింగు రోడ్డు ((ట్రిపుల్ ఆర్) దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను ఖరారు చేసేందుకు ఆర్అండ్‌బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో 12 మందితో అధికారుల కమిటీ ఏర్పాటుకు నిర్ణయం. ఈ కమిటీకి కన్వీనర్‌గా ఆర్అండ్‌బీ శాఖ ముఖ్యకార్యదర్శి ఉంటారు. పురపాలక, రెవెన్యూ శాఖల కార్యదర్శులతోపాటు ట్రిపుల్ ఆర్ పరిధిలోకి వచ్చే ఐదారు జిల్లాల కలెక్టర్లు, ఆర్అండ్‌బీ శాఖ, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, జియలాజికల్ విభాగం అధికారులు కమిటీలో ఉంటారు.

ప్రస్తుతం అమల్లో ఉన్న పోలీసు ఆరోగ్య భద్రత స్కీమ్‌ను స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్(ఎస్పీఎఫ్)కు కూడా వర్తింపజేయాలని నిర్ణయం.

తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మనోహరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కుకు రెవెన్యూ శాఖ నుంచి 72 ఎకరాల భూమిని బదిలీ చేయాలని నిర్ణయం.

ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు 58 ఎకరాల భూమిని రెవెన్యూశాఖ నుంచి బదిలీ చేయాలని నిర్ణయం.

ములుగు జిల్లా ఏటూరు నాగారంలో ఏర్పాటు చేసిన ఫైర్ స్టేషన్‌కు 34మంది సిబ్బంది.

రాష్ట్రంలో కొత్తగా అనుమతి పొందిన 8 మెడికల్ కాలేజీలకు 3వేల పైచిలుకు బోధన, బోధనేతర పోస్టుల మంజూరు. భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్.

కోస్గి ఇంజనీరింగ్ కాలేజీకి, హకీంపేటలోని జూనియర్ కాలేజీకి అవసరమైన పోస్టుల మంజూరు.

ఈ ఖరీఫ్ సీజన్ నుంచే సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్. ఇందుకోసం రూ.2,500 కోట్ల కేటాయింపు. ఈ ఖర్ఫీలో 1.43 కోట్ల మెట్రిక్ టన్నుల పంట వస్తుందని, ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల వరకు సన్నాలుంటాయని అంచనా.

అక్టోబరు నుంచి తెల్ల రేషన్ కార్డులను జారీ చేసి, దొడ్డు బియ్యాన్ని పంపిణీ చేయాలని నిర్ణయం. జనవరి నుంచి అన్ని రేషన్ కార్డులకూ సన్నబియ్యం.

హైడ్రాకు బదలాయించే అధికారాలివే..

జీహెచ్ఎంసీ చట్టం 1955 ద్వారా ఆక్రమణలను పరిశీలించడం, నోటీసులు ఇవ్వడం, అక్రమ కట్టడాలను కూల్చివేయడం, అనుమతి లేని ప్రకటనలకు జరిమానాలు విధించడంపై జీహెచ్ఎంసీ కమిషనర్ కలిగి ఉన్న అధికారాలు.. ఈ అంశాల మీదనే తెలంగాణ పురపాలక చట్టం 2019 ప్రకారం ఆయా కార్పొరేషన్, మునిసిపాలిటీల కమిషనర్లకు ఉన్న అధికారాలను హైడ్రాకు బదలాయించారు. ఈ చట్టం ద్వారా హైడ్రా కమిషనర్‌కు సెక్షన్ 72 ప్రకారం మున్సిపాలిటీల మీద సూపర్విజ్ చేసేందుకు అధికారిని నియమించే అధికారం

సెక్షన్ 99 ప్రకారం హైడ్రా కమిషనర్, లేదా హైడ్రా ప్రతినిధికి సమాచారం తెలుసుకునే అధికారం, ప్రాంగణంలోకి ప్రవేశించే అధికారం

సెక్షన్ 178(1), (2) ప్రకారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారాలు, సెక్షన్ 186 ప్రకారం జలవనరుల సంరక్షణ, గ్రీనరీ స్థలాలు, వారసత్వ కట్టడాల సంరక్షణ అధికారాలు బదలాయించారు.

హైదరాబాద్ మెట్రో వాటర్బోర్డు చట్టం 1989లోని సెక్షన్ 81 ప్రకారం ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువుల సంరక్షణ అధికారాలు, తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో చెరువుల సంరక్షణ కమిటీ ఏర్పాటుపై విశేష అధికారాలను కల్పించారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ సంరక్షణకు హైడ్రా కమిషనర్ చైర్మన్‌గా, కమిషన్ హెచ్ఎండీఏ కోచైర్మన్‌గా జీవోఎమ్మెస్ 129 జారీ చేశారు.

హెచ్ఎండీఏ చట్టం 2008లోని 8, 23ఏ సెక్షన్ల కింద హెచ్ఎండీఏ కమిషనర్‌కు ఉన్న అధికారాలు

తెలంగాణ భూ ఆదాయ చట్టంలోని 1317 ఎఫ్ ప్రకారం ఆక్రమణల తొలగింపు, ఆస్తుల సంరక్షణకు సంబంధించి కలెక్టర్, ఆర్డీవోలకు ఉన్న అధికారాలు

తెలంగాణ జలవనరుల శాఖ చట్టం 1357ఎఫ్ ప్రకారం కలెక్టర్, నీటిపారుదల శాఖ అధికారికి ఉన్న అధికారాలు

జీవోఎంఎస్ 67 ద్వారా 2002లో పట్టణాభివృద్ధి సంస్థలకు, ఎగ్జిక్యూటివ్ అధికారికి కల్పించిన అధికారాలు కల్పించారు.

తెలంగాణ భూ ఆక్రమణ చట్టం 1905లో సెక్షన్లు 3, 6, 7, 7ఏ కింద జిల్లా కలెక్టర్, తహసీల్దారు, నాయబ్ తహసీల్దారుకు ఉన్న అధికారాలను ఇచ్చారు.

వాల్టా చట్టం 2002, జీవో 168 ద్వారా తెలంగాణ బిల్డింగ్ నిబంధనలు, తెలంగాణ ఫైర్ సర్వీస్ చట్టం 1999లో ఉన్న అధికారాలు అప్పగించారు.

నియోజకవర్గాల్లో పనులకు బిల్లులు వెంటనే ఇవ్వండి

నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు సకాలంలో మంజూరు కాకపోవడం పట్ల పలువురు మంత్రులు అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. క్యాబినెట్ భేటీలో ఎజెండా అంశాలపై చర్చ ముగిసిన తర్వాత.. సీఎం, మంత్రులు కొద్దిసేపు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా చిన్న చిన్న పనులకూ బిల్లుల కోసం తాము జోక్యం చేసుకోవాల్సి వస్తోందని కొందరు మంత్రులు సీఎం రేవంత్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీంతో త్వరితగతిన బిల్లుల క్లియరెన్స్‌కు చర్యలు తీసుకుంటానని సీఎం వారికి చెప్పినట్లు సమాచాం. కాగా, అక్టోబరు మొదటి వారంలో మరోమారు మంత్రివర్గం సమావేశమయ్యే అవకాశం ఉంది. ఆ సమావేశంలో ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపైనే చర్చించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

'కాళేశ్వరానికి' లక్ష కోట్లు పెట్టి లక్ష ఎకరాలకూ నీరివ్వలేదు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై రూ.లక్ష కోట్లు ఖర్చు చేసినా.. లక్ష ఎకరాలకు కూడా నీరివ్వలేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్‌రెడ్డి ఆరోపించారు. తమ ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీకి సవరించిన అంచనాల ప్రకారం... రూ.4,637 కోట్లను కేటాయించి, 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించబోతోందని చెప్పారు. కాళేశ్వరం లిఫ్టులకు చేసే వ్యయం మాదిరిగా.. ఎస్ఎల్‌బీసీకి పదే పదే ఖర్చు చేయాల్సిన అవసరం లేదని, పూర్తి గ్రావిటీతో నీటిని అందించవచ్చని తెలిపారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎస్ఎల్బీసీపై అప్పటి సీఎం కేసీఆర్ చాలా వ్యంగ్యంగా మాట్లాడారని అన్నారు. కానీ, తాము 24 నెలల్లోనే దీనిని పూర్తిచేయబోతున్నామని చెప్పారు. ఫ్లోరైడ్ ప్రభావిత నల్లగొండ జిల్లాలో మిషన్ భగీరథ కింద నీరివ్వడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.6 వేల కోట్లు వ్యయం చేస్తే.. అందులో రూ.4 వేల కోట్ల స్కామ్ జరిగిందని ఆరోపించారు. ఫ్లోరైడ్‌ను మాయం చేశానని కేసీఆర్ చెప్పుకొన్నారే తప్ప.. ఇప్పుడు ఇంకా పెరిగిందని తెలిపారు. ఎస్ఎల్బీసీ పూర్తయితే.. భూగర్భ జలాలు పెరిగి, ఫ్లోరైడ్ దూరమవుతుందన్నారు.

హైడ్రా బుల్‌డోజర్లకు పెరిగిన స్పీడ్

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): నగరంలో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను కంటోన్మెంట్ అధికారులు శుక్రవారం కూల్చివేశారు. రక్షణ శాఖ భూముల్లో నిర్మించినందునే వీటిని కూల్చివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కంటోన్మెంట్ పరిధిలోని సుచిత్ర మార్గంలో నాలా ఫుట్‌పాత్‌ను ఆక్రమిస్తూ కొందరు దుకాణాలు నిర్మించారు. ఈ నిర్మాణాల వల్ల ట్రాఫిక్‌కు ఇబ్బందవుతోందని పోలీసులు ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించు కోలేదు. దీంతో బుల్డోజర్లతో రంగంలోకి దిగిన అధికారులు దుకాణాలను నేలమట్టం చేశారు. కాగా, హైదరాబాద్ నగరంలో నాలాలు, చెరువులను ఎంతటివారు ఆక్రమించినా వదిలేది లేదని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేసిన విషయం తెలిసిందే. ఇదే బాటలో కంటోన్మెంట్ కూడా అక్రమ కొట్టడాలపై చర్యలు ప్రారంభించడం గమనార్హం. ఇదిలావుంటే హుస్సేన్ సాగర్‌ను కబ్జా చేసి శాశ్వత నిర్మాణాలు చేశారని, జలవిహార్ వ్యర్థాలు అన్ని హుస్సేన్ సాగర్‌లోకే అంటూ వస్తున్న ఆరోపణలపై జలవిహార్ డైరెక్టర్ విజయ్ ఆదిత్య రాజు స్పందించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జలవిహార్ పై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేక జీవో ద్వారా తమకు 12.5 ఎకరాల స్థలానికి కేటాయించిందని.. అందులోనే వాటర్ పార్కును ఏర్పాటు చేశామని వెల్లడించారు. తమకు భూమిని కేటాయించిన తర్వాత కోర్టు కేసుతో ఆలస్యంగా 2007 నుంచి యాక్టివిటీ ప్రారంభించామని తెలిపారు. హెచ్ఎండీఏ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఇక్కడ కార్యకాలపాలు జరుగుతుందని జలవిహార్ డైరెక్టర్ పేర్కొన్నారు. మా కంపెనీ ప్రతిష్టను దెబ్బ తీసే విధంగా కొంతమంది వ్యక్తులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు ఫిర్యాదు చేసిన వాళ్లకు కూడా పూర్తి వివరాలు తెలియకపోయి ఉండవచ్చు.. వారు కూడా వచ్చి ఇక్కడ జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలన చేసుకోవచ్చు.. హైడ్రా ప్రభుత్వ విభాగం కాబట్టి వారు వచ్చి ఎలాంటి పరిశీలనలు చేసినా మేము పూర్తిగా సహకరిస్తాం.. ఇక్కడ ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను హుస్సేన్ సాగర్‌లో కలపడం లేదు. సీవేజ్ ట్రీట్మెంట్ చేసి వాటర్ బోర్డ్ లైన్‌లో కలుపుతున్నాం. చెత్తను కూడా సరైన పద్ధతిలో డిస్పోస్ చేస్తూ వాటన్నింటికీ ఫీజులు చెల్లిస్తున్నాం.. ఇక్కడ జరిగిన నిర్మాణాలు కూడా హెచ్ఎండీఏ అనుమతుల మేరకు మాత్రమే చేపట్టాం. ప్రభుత్వానికి ఎలాంటి బకాయిలు లేవు అన్ని సక్రమంగా చెల్లిస్తున్నాం. మొదటి దశలో ఐదేళ్లు ఆలస్యం అయిన అంశం మాత్రమే పెండింగ్లో ఉంది' అంటూ జలవిహార్ డైరెక్టర్ విజయ్ ఆదిత్య రాజు స్పష్టం చేశారు. మరోవైపు హుస్సేన్ సాగర్‌లో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా బుల్డోజర్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన థ్రిల్ సిటీ, జలవిహార్ పై హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. జలవిహార్‌ను కూల్చి వేయాలంటూ హైడ్రాకు సీపీఐ జాతీయ నేత, మాజీ ఎంపీ అజీజ్ పాషా ఫిర్యాదు చేశారు. హుస్సేన్‌సాగర్‌ను కబ్జా చేసి శాశ్వత నిర్మాణాలు చేపట్టిన జలవిహార్ పై చర్యలు తీసుకోవాలంటు డిమాండ్‌లు భారీగా వినిపిస్తున్నాయి. జలవిహార్ ఆక్రమణకు సంబంధించిన పూర్తి వివరాలను హైడ్రా కమిషనర్‌కు సీపీఐ నేతలు అందజేశారు. హుస్సేన్ సాగర్ ఎఫ్‌టఎల్, బఫర్ జోన్ పరిధిలో 12.5 ఎకరాల్లో జలవిహార్ ఏర్పాటు అయ్యింది. హుస్సేన్ సాగర్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధి జలవిహార్ నిర్మాణాన్ని వ్యతిరికిస్తూ ఫోరమ్ ఫర్ బెటర్ హైదరాబాద్ కోర్టును ఆశ్రయించింది. 2007లో జలవిహార్ ప్రారంభమైంది. జలవిహార్‌కు అప్పటి ప్రభుత్వం 30 ఏళ్ళు లీజ్‌కు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. జలవిహార్‌లో వాటర్ పార్క్, ఫంక్షన్ హాల్స్ ఉన్నాయి. సందర్శకుల ద్వారా వచ్చే డబ్బులు, ఫంక్షన్ హాల్స్ ద్వారా కోట్ల రూపాయలను జలవిహార్ అర్జిస్తోంది. జలవిహార్ వ్యర్థాలు అన్ని హుస్సేన్ సాగర్‌లోకే వెళతాయి. ఈ క్రమంలో జలవిహార్‌కు సంబంధించి ఫిర్యాదుల వెల్లువెత్తిన నేపథ్యంగా హైడ్రా తదుపరి టార్గెట్‌గా జలవిహారం నిలిచింది.

హైదరాబాద్‌లో మళ్లీ భారీ వర్షం..

పలుప్రాంతాల్లో రోడ్లన్నీ జలమయం

రాగల మూడ్రోజులు భారీ వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): హైదరాబాద్ సిటీలో మళ్ళీ భారీ వర్షం మొదలైంది. పదిరోజులు గ్యాప్ ఇచ్చి వరుణుడు మరోసారి హైదరాబాద్ నగరంపై ప్రతాపం చూపించాడు. శుక్రవారం సాయంత్రం నుంచి హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది.. దాదాపు గంటనుంచి వాన పడుతోంది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. మలక్ పేట, దిల్షుఖ్ నగర్, సైదాబాద్, చంపాపేట, చాదర్ ఘాట్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మరోవైపు కూకట్ పల్లి పరిసర ప్రాంతాల్లో కూడా వర్షం కురుస్తోంది. రోడ్లపై నీళ్లు నిలిచాయి. శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, మాదాపూర్, యూసుఫ్ గూడ, అమీర్ పేట్ పరిసర ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. దీంతో వాహనాల రాకపోకలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.. ఆఫీసులనుంచి ఇండ్లకు చేరుకునే క్రమంలో వాహన దారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నారు. తెలంగాణలో రాగల మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను ఆజరీ చేసింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మలుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, మన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లిలో వర్షాలు కురుస్తాయని చెప్పింది. జయశంకర్ భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం పలుచోట్ల ఈదురుగాలులు, మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇదిలా ఉండగా.. కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్ సహా పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిశాయి.

సింగరేణి కార్మికులకు దసరా బోనాంజ

మొదటి పేజీతరువాయి...

లాభాల బోనస్సు ప్రకటించారు. 33 శాతం వాటా కింద రూ.796 కోట్లను కార్మికులకు లాభాల వాటాగా చెల్లిస్తుండగా ఒక్కొక్క కార్మికుడు సగటున రూ.1లక్షా 90 వేల వరకు అందుకోనున్నాడు. సింగరేణి చరిత్రలో ఇదే అత్యధిక లాభాల వాటా బోనస్‌గా నిలువ నుంది. అలాగే తొలిసారిగా కాంట్రాక్టు కార్మికులకు కూడా లాభాల బోనస్ ను వర్తింపజేస్తున్నట్లు తెలిపారు.

గతం కన్నా 85 కోట్లు అధికం..

2022 –23 ఆర్థిక సంవత్సరంలో లాభాల వాటా కింద ప్రకటించిన 32 శాతంతో రూ.711 కోట్లను కార్మికులకు పంపిణీ చేశారు. ఇప్పుడు 33%తో రూ.796 కోట్లు పంపిణీ చేస్తున్నారు. ఇది గతం కన్నా 85 కోట్లు అధికం. అప్పుడు కార్మికులు సగటున ఒక లక్ష 70 వేల రూపాయలు అందుకోగా ఇప్పుడు ఒక లక్ష 90 వేల రూపాయలు అందుకోబోతున్నారు. గత ఆర్థిక సంవత్సరం సంస్థలో అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపడంతో ఎప్పుడూ లేనంతగా రూ.4701 కోట్ల నికర లాభాలను కంపెనీ ఆర్జించింది.

నాడు లాభాల బోనస్ రూ.2,782 – నేడు దాదాపు 2 లక్షలు

1990 దశకంలో తీవ్ర నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థను కార్మికులు, అధికారులు సమష్టిగా కృషి చేసి లాభాల బాట పట్టించారు. ఈ నేపథ్యంలో కార్మికులకు లాభాల్లో వాటా ఇచ్చి ప్రోత్సహించాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. 1999 –2000 సంవత్సరం లో తొలిసారిగా నాడు వచ్చిన 300 కోట్ల రూపాయల లాభాల్లో 10% అనగా 30 కోట్లను లాభాల వాటా బోనస్ గా ప్రకటించారు. నాడు కంపెనీలో ఉన్న ఒక లక్ష 8 వేల మంది కార్మికులకు ఒక్కొక్కరికి సగటున 2,782 రూపాయలను లాభాల వాటాగా పంపిణీ చేశారు. ఈ సాంప్రదాయం దేశంలోని ఏ ప్రభుత్వ రంగ సంస్థలోనూ లేదు. నాటి నుంచి సింగరేణి సంస్థ వరుసగా లాభాలు సాధిస్తూ దేశంలోనే అగ్రస్థాయి సంస్థగా నిలుస్తూ వస్తోంది. దీనితో లాభాల వాటా బోనస్‌ను ప్రతీ ఏడాది పెంచుతూ కార్మికులకు పంపిణీ చేస్తున్నారు. 2013–24లో లాభాల బోనస్ 20 శాతాని కి పెరిగింది. అప్పుడు సగటున కార్మికుడు 13,751 రూపాయలు లాభాల వాట బోనస్ గా స్వీకరించాడు. 2021– 22 నాటికి ఇది 30 శాతానికి చేరుకోగా సగటున కార్మికుడికి సుమారు 90 వేల రూపాయల వరకు అందింది. ఈ ఏడాది సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా 33 శాతం లాభాల వాటా బోనస్ గా ప్రకటించడం వలన మస్టర్లు అధికంగా ఉన్న కార్మికులు 2.5 లక్షలకు పైగా బోనస్ అందుకునే అవకాశం ఉంది. అయితే సగటున మాత్రం 1,90,000 రూపాయలను కార్మికులు అందుకోనున్నారు.

కాంట్రాక్టు సిబ్బందికి కూడా బోనస్

సింగరేణి కాలరీస్ చరిత్రలో తొలిసారిగా ఈ ఏడాది పొరు గు సేవల కింద పని చేస్తున్న కాంట్రాక్టు, ఒప్పంద కార్మికుల కూడా లాభాల బోనస్సు చెల్లించాలని నిర్ణయించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు.. కంపెనీ లో 25 వేల మంది వరకు కాంట్రాక్టు, పొరుగు సేవల సిబ్బంది పని చేస్తున్నారు. వీరిలో గత ఆర్థిక సంవత్సరంలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారికి నిబంధనల ప్రకారం బోనస్‌ను చెల్లించనున్నారు. సగటున రూ.5 వేల వరకు లాభాల బోనస్‌ను కాంట్రాక్టు కార్మికులు పొందే అవకాశం ఉంది.

ఇది క్షమించరాని నేరం

మొదటి పేజీతరువాయి...

వ్యవహారంపై దుమారం చెలరేగిన వేళ.. సీఎం చంద్రబాబుకు బండి సంజయ్ లేఖ రాశారు. 'ఈ వ్యవహారం శ్రీవారి భక్త కోటిని, యావత్ ప్రపంచంలోని హిందుల మనోభావాలను తీవ్రంగా కలచివేస్తోంది. తిరుమల పవిత్రతను దెబ్బ తీశారని, అన్యమత ప్రచారం జరుగుతోందని గతంలో ఫిర్యాదులు వచ్చినా అప్పటి పాలకులు పట్టించుకోలేదు. ఎర్ర చందనం కొల్లగొడుతూ ఏడు కొండలవాడిని రెండు కొండలకే పరిమితం చేశారని చెప్పినా స్పందించలేదు. జంతువుల కొవ్వును లడ్డూ ప్రసాదంలో వినియోగించారని మీరు చేసిన వ్యాఖ్యలతో కల్తీ నిజమేనని యావత్ హిందూ సమాజం భావిస్తోంది. ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగించడం అత్యంత నీచం. దీన్ని హిందూ ధర్మంపై జరిగిన భారీ కుట్రగానే భావిస్తున్నాం. లడ్డూ ప్రాముఖ్యతను తగ్గించేందుకు తితిదేపై కోట్ల మంది భక్తులకు ఉన్న విశ్వాసాన్ని సడలించేందుకు ఈ కుట్ర చేశారు.. క్షమించరాని నేరానికి ఒడిగట్టారని అన్నారు. అన్య మతస్తులకు తితిదే పగ్గాలు అప్పగించడం, ఉద్యోగాల్లో అవకాశం కల్పించడం వల్లే ఈ దుస్థితి వచ్చింది. ఉన్నత స్థాయి వ్యక్తుల ప్రమేయం లేనిదే ఏళ్ల తరబడి ఈ కల్తీ దందా జరిగే అవకాశం లేదు. సీబీఐతో విచారణ జరిపిస్తేనే సమగ్ర దర్యాప్తు జరిగి వాస్తవాలు నిగ్గు తేలే అవకాశముంది. ఈ విషయంలో అంతిమ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానిదే. రాజకీయ ప్రయోజనాలను పూర్తిగా పక్కన పెట్టి హిందువుల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. తక్షణమే సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోండని చంద్రబాబును బండి సంజయ్ కోరారు.

మీపైనే భారతీయ పోలీసింగ్ ఆధారపడి వుంది

అందని సాయం.. రైతన్నల కష్టాలు

అనంతగిరి,సెప్టెంబర్ 20 (మనం న్యూస్) : గత 20 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామంలో పాలేరు వాగు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో ప్రవాహానికి గ్రామంలో ఉన్న ఇండ్లలోకి నీరు చేరి ఆస్తి పంట నష్టం తీవ్రంగా వాటిల్లింది దీనిపై అధికారులు ప్రజా పతినిధులు పర్యవేక్షణ చేసిన కూడా ఎలాంటి న్యాయం జరగలేదని బాధితులు వాపోతున్నారు రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులకు సహాయార్థం 16500 రూపాయలు పంట నష్ట సహాయం ఇస్తామని హామీ ఇచ్చిన ఎలాంటి సహాయం అందలేదని బాధితులు వాపోతున్నారు ఆ నీరు ఇండ్లలోకి చేరడంతో ఆరోగ్య పరిస్థితులు తలెత్తుతున్నాయని శ్వాసకోస విష జ్వరాలు రావడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు ఒకవైపు ఇండ్లు ధ్వంసమై ఇబ్బంది పడుతుంటే మరోవైపు ఆరోగ్యం క్షీణించి వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రాష్ట్ర నాయకులు కేంద్ర నాయకులు కూడా గొండ్రియాల గ్రామంలో పర్యటించిన వారి పర్యవేక్షణ పర్యటనికే పరిమితమైందని ప్రజలు వాపోతున్నారు.

అన్నదాతల ఆర్తనాదాలు

గొండ్రియాల గ్రామంలో పాలేరు వాగు వరద ఉధృతి కి ఆస్తి నష్టమే కాక పంట పొలాలు కూడా తీవ్రస్థాయిలో దెబ్బతిన్నాయి విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు కూడా నెలకొరగడంతో రైతులకు తీవ్ర నిరాశ ఎదురైంది దీంతో రైతులు పంటలు దక్కించుకోవడం కోసం ప్రత్యామ్నాయ చర్యలలో భాగంగా జనరేటర్ లను ఉపయోగిస్తున్నారు వివిధ ప్రాంతాల నుండి కిరాయిలకు తీసుకువచ్చి పంటను కాపాడుకుంటున్నారు సుమారు ఒక

రైతుకు ఒక రోజుకు 8000 నుండి 10000 వెచ్చిస్తున్నట్లు రైతులు తెలిపారు భారీ వర్షాలు వచ్చి సుమారు 20 రోజులు గడుస్తున్న నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎన్ఎస్పి ద్వారా వచ్చే నీరు కూడా అంధక తీవ్రస్థాయిలో ఇబ్బందులు గురవుతున్నట్లు వారి గోడును వెళ్ళబోసుకుంటున్నారు నడిగూడెం మండలం రామచంద్రాపురం కాల్వ గండి మరమ్మత్తుల పనులు పూర్తవకాకపోవడంతో నియోజకవర్గంలో రైతులకు కూడా తీవ్ర నిరాశే ఎదురైంది.

వరద బాధితులకు అండగా నిలవడం అభినందనీయం

- విద్యార్థులు చిన్ననాటి నుంచి సామాజిక సేవను అలవర్చుకోవాలి
- సేవా కార్యక్రమాలతో భావితరాలకు ఆదర్శంగా నిలవాలి
- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్

కోదాడ, సెప్టెంబర్ 20 (మనం న్యూస్) : విద్యార్థులు చిన్ననాటి నుంచి సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకొని భవితరాలకు ఆదర్శంగా నిలవాలని కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ నందు వరద బాధితుల సహాయార్థం విద్యార్థులు సేకరించిన 20వేల రూపాయల విరాళాలతోటి పట్టణంలోని 13 వ వార్డు చెరువు కట్ట కింద గల లోతట్టు ప్రాంత వరద బాధిత పేదలకు బియ్యంతో పాటు14 రకాల నిత్యవసరాల సరుకులను పంపిణీ చేసి మాట్లాడారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే సామాజిక సేవా దృక్పథం, మానవతా విలువలు పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు బాల్యం నుంచి సహాయ గుణాన్ని పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి,డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్,మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,స్థానిక కౌన్సిలర్ లంకెల రమ నిరంజన్ రెడ్డి,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మార్కండేయ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,లింగయ్య,ఖాజా ,బడుగుల సైదులు,రామకృష్ణ,జానకి రామ్,ముక్తార్,పాండురంగ చారి, వేణుకుమార్,చిన్నప్ప,మీనాక్షి,పద్మావతి,కరుణ,రాణి,విజయ తదిత రులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో జేసీబీల సేల్స్, రిపేర్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 20 (మనం న్యూస్) : రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్ గా మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఓవైపు అధికారులతో సమీక్షిస్తూ... ప్రపంచస్థాయి స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్న నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ జిలాతో పాటు రాష్ట్రస్థాయిలో తగిన గుర్తింపు పొందిన మిర్యాలగూడ పట్టణంలో ఎన్ఎస్పీ క్యాంప్ లో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ పరిధిలో ఉన్నటువంటి రాజీవ్ గాంధీ స్టేడియాన్ని శుక్రవారం జేసీబీల రిపేర్, సేల్స్ సర్వీస్ సెంటర్ గా వినియోగించడం పై క్రీడాభిమానులు, క్రీడాకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర, లేదా జాతీయ స్థాయి క్రీడా మైదానంగా మార్చాల్సిన ఈ రాజీవ్ గాంధీ స్టేడియాన్ని నిర్లక్ష్యంగా వదిలేయడంతో పాటు జేసీబీ రిపేర్లకు, సేల్స్ కు వినియోగిస్తున్న... అధికారులు కనీస చర్యలు తీసుకోక పోవడంపై క్రీడాకారులు మండిపడుతున్నారు. దర్జాగా టెంట్లు వేసి జేసీబీలకు రిపేర్లు చేశారని కనీసం స్పోర్ట్స్ అథారిటీ నుంచి పర్మిషన్ లేకుండా జేసీబీలను రిపేర్, సేల్స్ చేయటం సరికాదని క్రీడాభిమానులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే స్టేడియంలో మీటింగ్ ల పేరిట గోతులు పడగా... తాజాగా జేసీబీ ల రిపేర్లతో స్టేడియం స్వరూపం మారిపోయిందన్నారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. రాజీవ్ గాంధీ స్టేడియంలో జేసీబీల సేల్స్, రిపేర్ల నిర్వహణపై జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఇంచార్జ్ ను ఫోన్ లో సంప్రదించి నప్పటికీ స్పందించలేదు.

జమిలి ఎన్నికల విధానం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

- ఎండి.జహంగీర్ ,సిపిఎం జిల్లా కార్యదర్శి

వలిగొండ, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ఉన్నత స్థాయి కమిటీ దేశంలో ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని తీసుకురావడం వల్ల దేశ ఫెడరల్ విధానానికి విగాథం కలుగుతుందని ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమైనదని అందరు వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. శుక్రవారం రోజున పులిగిల్ల గ్రామంలో సిపిఎం నాయకులు కళ్ళెం సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సిపిఎం గ్రామశాఖ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని తీసుకురావడం వల్ల దేశంలోని ఐక్యతకు ఫెడరల్ స్ఫూర్తికి విగాథం కలిగే అవకాశాలు ఉన్నాయని, దీనివల్ల ఐదు సంవత్సరాలు పరిపాలించవలసిన ప్రభుత్వాలు రెండూ లేదా మూడు సంవత్సరాలు మాత్రమే అవసరమైతే ఒక సంవత్సరం మాత్రమే పదవీకాలంలో ఉంటాయని దీని ద్వారా రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడుతుందని వారు అన్నారు. జెమిలి ఎన్నికల విధానం ద్వారా ఆర్టికల్ 83, ఆర్టికల్ 172ను సవరించాల్సిన పరిస్థితి వస్తుందని రాజ్యాంగంలోని మార్పులకు బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగమని వారు అన్నారు. గత సంవత్సరం 10 రాష్ట్రాలకు ఎన్నికలు జరిగినా మళ్లీ 2020 8 సంవత్సరంలో ఎన్నికలు జరపవలసిన అవసరం వస్తుందని, అప్పుడు ఏర్పడిన ప్రభుత్వాలు ఒక సంవత్సరం అంతకంటే తక్కువ సమయ కాలమే అధికారంలో ఉంటాయని వారు అన్నారు. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, కర్ణాటక, త్రిపుర, తెలంగాణ, మిజోరాం, మధ్యప్రదేశ్, చతిస్గడ్, రాజస్థాన్ రాష్ట్రాలకు ఈ పరిస్థితి ఉంటుందని వారు సూచించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తుందని దానిలో భాగంగానే జమిలి ఎన్నికల విధానం అని వారు అన్నారు. ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మిరెడ్డి, మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకట్ రెడ్డి, శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి, నాయకులు బుగ్గ ఐలయ్య, వరికుప్పల యాదయ్య, వేముల చంద్రయ్య, వరికుప్పల శంకరయ్య, ఫైళ్ల వీరారెడ్డి, వేముల ఆనంద్, వనం యాదయ్య, వేముల జైలు, కొమ్మిడి సత్రిరెడ్డి, వేముల అమరెందర్, మారబోయిన ముత్యాలు, వడ్డేమని మధు, వడ్లకొండ శంకరయ్య, వడ్డేమని రవి, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గుడుంబాపై ఎక్సైజ్ శాఖ విస్తృత దాడులు

- 3 ద్విచక్ర వాహనాల స్వాధీనం
- 16 లీటర్ల సారాయి,35 కిలోల బెల్లం స్వాధీనం
- హుజూర్ నగర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ జి. నాగార్జునరెడ్డి

హుజూర్ నగర్, సెప్టెంబర్ 20(మనం న్యూస్) : గుడుంబా అక్రమ రవాణా చేసిన యెడల చట్టరీత్యా చర్యలు తప్పవని హుజూర్ నగర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ జిన్నా నాగార్జునరెడ్డి అన్నారు.శుక్రవారం మఠంపల్లి మండలం కొత్త తండకి చెందిన బాణోత్ బాలు తన ద్విచక్ర వాహనం టివిఎస్ ఎక్సెల్ పై సుమారు 8 లీటర్ల సారాయి తరలిస్తూ పట్టుబడగా సారాయితో పాటు తన వాహనాన్ని సీజ్ చేసి నిందితునిపై కేసు నమోదు చేశామని అలాగే అదే గ్రామానికి చెందిన ధారవత్ నాగుతన ద్విచక్రవాహనం పై సుమారు 8 లీటర్ల సారాయి తరలిస్తూ పట్టుబడగా సారాయితో పాటు వాహనం హీరో హోండాను తన వాహనాన్ని సీజ్ చేసి నిందితునిపై కేసు నమోదు చేశామని అలాగే చింతలపాలెం మండలానికి చెందిన శేషం రామకృష్ణ తన ద్విచక్ర వాహనం బజాజ్ సిటీ 100పై జగ్గయ్యపేట నుండి అందాజ 35 కిలోల బెల్లం తరలిస్తూ ఉండగా బెల్లంతో పాటు వాహనంను దొండపాడ్ వద్ద సీజ్ చేసి, నిందితునిపై కేసు నమోదు చేశామని సీఐ విలేకరులకు తెలిపారు.ఈ దాడుల్లో ఎస్సైలు జగన్మోహన్ రెడ్డి,దివ్య,సిబ్బంది నాగరాజు, రవికుమార్,రుక్మ రెడ్డి,ధనుంజయ్,స్వాతి, పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కోదాడ పట్టణంలో స్పెషల్ డ్రైవ్ శానిటేషన్ కార్యక్రమం
- డాక్టర్ నిరంజన్ డిప్యూటీ డిఎంహెచ్ఓ

కోదాడ,సెప్టెంబర్ 20(మనం న్యూస్) : జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నిరంజన్ ఆదేశానుసారం కీటక జనిత నివారణ సబ్ యూనిట్ ఆఫీసర్ సముద్రాల సురేందర్ పర్యవేక్షణలో కోదాడ పట్టణం లో డివిజన్ పరిధిలోని వైద్య సిబ్బంది చేత స్పెషల్ డ్రైవ్ శానిటేషన్,డ్రై డే మరియు దోమ లార్వాలను నివారించడానికి కార్యక్రమాన్ని నిర్వహించారు.సురేందర్ మాట్లాడుతూ పరిసరాల పారిశుధ్యం మరియు దోమల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంటూ రోగాల బారిన పడకుండా చూసుకోవాలని కోరారు.ప్రస్తుత వర్షాకాలంలో తీవ్రంగా వ్యాపిస్తున్న సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా,చికెన్ గున్యా,బోదకాలు,మెదడువాపు, హెపటైటిస్ బి కామెర్లు,టైఫాయిడ్ పలు రకాల వ్యాధులను అరికట్టడానికి పరిశుభ్రమైన నీరు, ఆహారం, పారిశుద్ధ్యంతోనే జబ్బుల నివారణకు సాధ్యమని ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తున్నారు.గృహాల మధ్య ఖాలి స్థలాల్లో చెత్త వేయరాదు, పెంటకుప్పలు లేకుండా చేయాలి,మరుగు దొడ్ల గాలి గోట్టాలకు జాలిలు అమర్చాలి,ఏడీస్ ఈజిప్టీ దోమ మంచి నీళ్లలోనే పెరుగుతుంది కాబట్టి ఇది డెంగ్యు జ్వరాన్ని కలగజేస్తుంది దోమల పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలి దోమతెరలను వాడాలి.అన్ని వార్డుల్లో ఆశ వర్కర్లతో ఫీవర్ సర్వే నిర్వహించి మందులను పంపిణీ చేశారు.దోమల నివారణ కోసం నీటి గుంటలో ఆయిల్ బాల్స్ వేశాము.మురుగు కాలువల్లో టెమిపాస్ ద్రావణాన్ని పిచికారి చెపించాము.

కోదాడ పట్టణ ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల జబ్బులకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వ్యక్తి గత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ గృహాల్లో దోమల నివారణకోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి.వీదులలో బ్లీచింగ్ పౌడర్ చల్లించటం జరిగింది పట్టణంలోని అన్ని వార్డుల్లో నీటి నిల్వల్లో ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది.ప్రజలందరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి ప్రభాకర్,పబ్లిక్ హెల్త్ నర్స్ వెంకట్రామమ్మ,హెల్త్ అసిస్టెంట్లు లింగం రామకృష్ణ ,గాంధీ రాజ్. లింగయ్య, సురేష్,కృష్ణ మూర్తి,యాతాకుల మధు బాబు,ఆరోగ్య కార్యకర్తలు,ఏఎన్ఎం లు కల్పన, రజియా,కల్యాణి,ఆశా వర్కర్లు,మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య మిత్రులను ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించాలి

- కొనసాగుతున్న 3వరోజు సమ్మె

నల్లగొండ,సెప్టెంబర్ 20 (మనం న్యూస్) : రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య మిత్రులను ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆరోగ్యశ్రీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ముందు జరుగుతున్న సమ్మె మూడవరోజు కొనసాగింది. ఈ సమ్మె శిబిరానికి హాజరై సత్తయ్య మాట్లాడుతున్న రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య మిత్రుల సమస్యలు పరిష్కరించాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కి, ఆర్థిక శాఖ మంత్రికి, ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి పత్రాలు ఇచ్చిన సందర్భంలో సానుకూలంగా స్పందించి జీవో నెంబర్ 60 ప్రకారం 22,750 వేతనం చెల్లించమని సీఈవో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. హామీ తప్ప అమలుకు నోచుకో పోవడంతో ఆగస్టు 6న ప్రభుత్వానికి, ట్రస్ట్ కు సమ్మె నోటీస్ ఇచ్చామని తెలిపారు. ప్రభుత్వం సమ్మె నోటీసుకు ఎలాంటి స్పందన లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో ఈ నెల 18 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్ళామని అన్నారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు ఆహ్వానించి ఆరోగ్య మిత్రుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. డిపిఓ క్యాడర్ కల్పించి తక్షణమే 22 ,750 వేతనం అమలు చేయాలని ,అవుట్సోర్సింగ్ ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి ఆరోగ్యశ్రీ ట్రస్ట్ నేరుగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, సీనియారిటీ ప్రకారం ఆరోగ్య మిత్రులకు ప్రమోషన్స్ ఇవ్వాలని, పి.హెచ్.సిలలో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రులను తిరిగి పీహెచ్ సి లలో నియమించాలని, విధి నిర్వహణలో మరణించిన ఆరోగ్య మిత్రులకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సమ్మె చేస్తున్న ఆరోగ్య మిత్రుల చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని లేనియెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సలివొజు సైదాచారి, ఆరోగ్య మిత్ర యూనియన్ జిల్లా అధ్యక్షులు గోలి నాగరాజు, కార్యధర్శి బూరుగు సైదులు, రాష్ట్ర కమిటి సభ్యులు నరేష్, లింగస్వామి, గోవింద రెడ్డి, ఆరోగ్యమిత్రలు భోజ్యా నాయక్, రవి ,మల్లయ్య , శేకర్, వేణు, రాధ, ఇందిర, మధుసూదన్, వరలక్ష్మి, సంతోష, రోజా తదితరులు పాల్గొన్నారు.

సోమయ్య మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 20 (మనం న్యూస్): ఆత్మకూరు(ఎం) మండలం పల్లెపాడు గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ సుగురు సోమయ్య గుండెపోటుతో మరణించారు. వారి భౌతికాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఆలేరు మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నివాళులు అర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కోరే బిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, పంజాల వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ గ్రామశాఖ అధ్యక్షులు కాలే మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య, మాజీ ఎంపిటీసీ సుంకరి పర్శరాములు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, కొత్తపల్లి పెట్టయ్య, నరసయ్య, ఏనుగు వెంకట్ రెడ్డి, కుసుమని సత్యనారాయణ్, మాజీ వార్డ్ నెంబర్లు వడ్డబోయిన సుధాకర్, గజ్జలి పరశురాము పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్సీ సెంటర్‌ను పరిశీలించిన ఎంపీడీఓ

అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 20 (మనం న్యూస్) : మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ను శుక్రవారం ఎంపీడీఓ కరుణాకర్ రావు సందర్శించి రోగులకు అందుతున్న వైద్యం తీరును పరిశీలించినారు. హాస్పిటల్ లోని కేసుల ఒపీ రిజిస్టర్ పరిశీలించి చికిత్స అందిస్తున్న విధానాన్ని వైద్యులను అడిగి తెలుసుకోన్నారు . తదుపరి ఎంపీపీస్ పాఠశాలను సందర్శించి పారిశుద్ధ్య విషయమై పరిశీలన చేసి విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్నం భోజనంను పరిశీలించినారు. విద్యార్థులకు భోజననికి ముందు చేతులు శుభ్రముగా ఎలా చేసుకోవాలో తగు సూచనలు చేసినారు.స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా అడవిదేవులపల్లి మరియు ఉల్సాయిపాలెం గ్రామములను సందర్శించి పారిశుద్ధ్య పనులను పరిశీలన చేసినారు. ఫ్రై డే డ్రై డే సందర్భంగా గ్రామాలలోని ఇండ్లను సందర్శించి నిల్వ ఉన్న నీరు ను పారిశుధ్య కార్మికుల చే తొలగించినారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పారిశుద్ధ్య పాటించాలని తెలియచేస్తూ, త్రాగు నీరు వేడి చేసి చల్లార్చి త్రాగాలని ఆయన కోరినారు. అటాగే తప్పనిసరిగా దోమతేరలు వాడలని గ్రామస్తులకుఅవగాహణ కల్పించినారు , ప్రతి రోజు తడి పొడి చెత్త వేరు వేరుగా చేసి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి తగు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమం లో డా క్టర్ సయ్యద్ అజహర్ అహ్మద్, డాక్టర్ రామాంజనేయులు,. కార్యదర్శులు పి. దుర్గయ్య నరసింహమూర్తి, సీఓ వై.ఉమ మహేశ్వర్ ఎం.రవికుమార్ బిల్ – కలెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

మల్లెమాల వెంకన్నపై చర్యలు తీసుకోవాలి

నల్లగొండ,సెప్టెంబర్ 20 (మనం న్యూస్) : వాటా చట్టాన్ని ఉల్లంఘించి బోరు వేయించిన మాదుగులు పెళ్ళికి చెందిన మల్లెమాల వెంకన్న పై చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన మండల జానకిరామ్ ఆరోపించారు శుక్రవారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.గ్రామం మండలం మాదుగుల పెళ్లి నల్లగొండ జిల్లా.. తన తల్లిదండ్రులైన. మండల లక్ష్మమ్మ భర్త వెంకటయ్య. సర్వేనెంబర్ 275/1 లో గల మొత్తం విస్తీర్ణం1.39 గుంటల వ్యవసాయ పట్టా భూమిలో నీ కి పుల్లెమల వెంకన్న అతని సహచరులు మా పై దాడికి చేసినారు .వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి మా మీద దౌర్జన్యానికి పాల్పడుతున్నారు. 2003 వాటర్ అండ్ ట్రీస్ ప్రొటెక్షన్ యాక్ట్ నిబంధనలు పాటించకుండా మా సొంత భూమిలో ఉన్న బోరుకు 100 మీటర్ల వ్యవధి పాటించకుండా 60 మీటర్ల పొడవులో బోరు వేయించుకొని .మమ్ములను వేధింపుల గురి చేస్తున్నారు. మమ్ములను బెదిరిస్తూ మాకు ప్రాణం హాని ఉంది. మేము ఎమ్మార్వో కి ఆర్డీవో కలెక్టర్ ఎస్పీ గారికి వినతి పత్రాలు సమర్పించిన ఎలాంటి చర్య తీసుకోలేదు .ఇప్పటికైనా మా యందు దయ ఉంచి వాల్టా చట్టం కింద వాళ్ళని అరెస్టు చేసి మాకు రక్షణ కల్పించ వలసిందిగా కోరుతున్నాము .వివిధ అధికారులను సంప్రదించినా కూడా ఫలితం లేకుండా ఉన్నది. మేము పొలం కాడ లేని సమయంలో మా వ్యవసాయ భూమిలో ఉన్న మోటర్ పంప్ సెట్టు పైప్లైన్ ధ్వంసం చేసినారు. నాకు న్యాయం చేయవలసిందిగా తెలియజేస్తున్నాను.

మనం

Follow : @Manamnews

ఖమ్మం

మానవ మనుగడలో సూక్ష్మ జీవుల పాత్ర కీలకం

ఖమ్మం, సెప్టెంబర్ 20(మనం న్యూస్)ః మానవ మనుగడలో సూక్ష్మ జీవుల పాత్ర అత్యంత కీలకమైనదని ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అన్నారు.శుక్రవారం నాడు అంతర్జాతీయ సూక్ష్మ జీవుల వారోత్సవాలు జరుగుతున్న సందర్భంగా కళాశాల మైక్రోబయాలజి విభాగాధిపతి డా.జి.రేణుక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సంబంధిత అంశాలపై స్రృజనాత్మకపోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నుద్దేశించి ఆయన మాట్లాడుతూ , సూక్ష్మ జీవులు మానవ ఆరోగ్యం, వ్యవసాయం పరిశ్రమలు పర్యావరణం పై ప్రభావాన్ని చూపుతున్నారని అన్నారు. అనంతరం వ్యాసరచన,రంగళి, ప్రోబయోటిక్ ఫుడ్ ఫెస్ట్ పోటిలలో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రముఖకవి అధ్యాపకులు డా.సీతారాం రాసిన మ్యాన్ ఈజ్ ఏ మైక్రోబ్ విద్యార్థులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డా.ఏ.ఎల్.ఎన్ శాస్త్రి,డా.బానోత్ రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.రమాసత్యవతి, అకడమిక్ కోఆర్డినేటర్ డా.జి.వీరన్న, వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

నయాబజార్ పాఠశాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం

- తుమ్మల యుగంధర్

ఖమ్మం, సెప్టెంబర్ 20(మనం న్యూస్) ః నయాబజార్ పాఠశాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ పేర్కొన్నారు. తుమ్మల యుగంధర్ యువసేన ఆధ్వర్యంలో వరద బాధిత విద్యార్థులకు నోటు పుస్తకాలు, వరదల్లో పూర్తి స్థాయిలో దెబ్బతిన్న కంప్యూటర్ల స్థానంలో కొత్త కంప్యూటర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యుగంధర్ మాట్లాడుతూ ఇటీవల వరదల కారణంగా దెబ్బతిన్న నయాబజార్ పాఠశాలను జిల్లాకే తలమానికంగా తీర్చి దిద్దుతామని, పాఠశాల ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతామని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తానని, కూలిన ప్రహరీ గోడను వెంటనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు. వరద బాధిత విద్యార్థులకు అండగా వుంటానని, ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువే పరమావధి కావాలని, నీట్, ఐఐటి లాంటి పోటీ పరీక్షల్లో సత్తాచాటుకుని, సీట్లు సాధించి, కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు ఆసరాగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ వసతి గృహంలో వుంటున్న 250 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుధారాణి, కళాశాల ప్రిన్సిపల్ కె.రామారావు, కార్పొరేటర్ రఫీదా ముస్తాఫ, నాళం సతీష్, తమ్మిశెట్టి పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పీఎస్ఆర్ ట్రస్ట్ వరద సాయం

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 20(మనం న్యూస్)ః ప్రభుత్వ సాయానికి తోడు తమ వంతు సాయం కూడా అందించాలని సదుదేశ్యంతో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి చెందిన పీఎస్ఆర్ చారిటిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన వరద సాయం శుక్రవారమూ కొనసాగింది. ఖమ్మం రూరల్ మండలం శ్రీరాం నగర్, ఎదులాపురం గ్రామాల్లో ఒక్కో కుటుంబానికి రూ.5000 చొప్పున ఆర్థికసాయంతో పాటు నిత్యవసరాలను సుమారు 45 కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్ నాయక్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, చారి, రాజు, భుజంగరావు, రమేష్, శేషు రెడ్డి, సీపీఐ నాయకులు వెంపటి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

పాలేరు ఎడమ కాల్వ కెనాల్ బెడ్ పనులు పూర్తి చేయాలి

- పనులను పరిశీలించిన కలెక్టర్

కూసుమంచి, సెప్టెంబర్ 20(మనం న్యూస్)ః యుద్ధ ప్రాతిపదికన పాలేరు ఎడమ కాల్వ కెనాల్ బెడ్ పనులు రాత్రి వరకు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందజేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పాలేరు ఎడమ కాల్వ కెనాల్ బెడ్ పనులు జరిగే ప్రదేశాన్ని పరిశీలించారు. కెనాల్ బెడ్ 6 మీటర్ ల మేరకు పనులు చేయాల్సి ఉండగా, మూడు మీటర్ లకు పైగా పనులు పూర్తి అయినట్లు ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్ కలెక్టర్ కు తెలిపారు. కెనాల్ బెడ్ పనులు రాత్రి వరకు పూర్తి చేసి వెంటనే రైతులకు సాగునీరు వదలాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్వెంట ఇరిగేషన్ ఇఇ అనన్య, అధికారులు, తదితరులు ఉన్నారు.

పక్కా ప్రణాళికతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 4.29 వేల పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం
- 236 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పన
- ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై కలెక్టర్ సమీక్ష

ఖమ్మం, సెప్టెంబర్ 20(మనం బ్యూరో)ః జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 ధాన్యం పంట పక్కా ప్రణాళికతో కొనుగోలు చేసేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబంధించి రూపొందించుకున్న ప్రణాళిక, అందుబాటులో ఉన్న మౌళిక వసతులు, తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసంలో ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారీగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతంగా పని చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం యంత్రాలను పరీక్షించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళికవసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, తూకం యంత్రాలు, టార్పాలిన్ మొదలగు వసతులు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం దిగుబడి ఆధారంగా అవసరమైన మేర గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 6 లక్షల 77 వేలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా ఉందని, ఇందులో 4 లక్షల 29 వేలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని, వీటి కొనుగోలుకు 236 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అంచనా వేసామని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సన్న రకాల ధాన్యాలను, ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యులు, వ్యవసాయ విస్తరణ అధికారితో సమన్వయం చేసుకుంటూ గుర్తించాలని, వీటిని కొనుగోలు చేసిన తర్వాత కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. సన్న రకం ధాన్యం కొనుగోలు సమయంలో నాణ్యతను నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సన్న రకాల ధాన్యం గుర్తింపు కోసం వ్యవసాయ విస్తరణ అధికారులను పెద్ద కొనుగోలు కేంద్రాలకు కేటాయించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు వీలుగా అవసరమైన మేర వాహనాలు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం రవాణాకు కేటాయించిన వాహనాలు దానికి మాత్రమే వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 1 నాటికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర మొదలు అంశాలను వివరిస్తూ కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలుకు సంబంధించిన నివేదిక సమర్పించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జికి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, ఈ అంశం రైతులలో విస్తృతంగా వెళ్ళాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్డీవో ఆర్. సన్యాసయ్య, డి.సి.ఎస్.ఓ. కె. చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా రవాణాధికారి వి. వెంకట్ రమణ, లీగల్ మెట్రాలజీ డి.ఎల్.ఎం.ఓ. ఐ. విజయ్ కుమార్, డి.ఎం.ఓ. ఎం.ఏ. అలీం, డి.సి.ఎం.ఎస్. బిజినెస్ మేనేజర్ కె. సందీప్, డి.సి.ఓ. అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం. డి. ఆసిఫ్ అన్వర్, ఎఫ్.సి.ఐ. మేనేజర్ కె. ఎన్. రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. మహమ్మద్ నూరుద్దీన్, డి.పి.ఎం. బి.దర్గయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సాగర్ ఎడమ కాలువ గండ్లు సత్వరమే పూడ్చాలి

- సాగు నీరు విడుదల చేయాలి
- ఎండిపోతున్న పంటలను కాపాడాలి
- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

ఖమ్మం, సెప్టెంబర్ 20(మనం బ్యూరో)ః భారీ వర్షాల మూలంగా సెప్టెంబర్ ఒకటో తేదీన పాలేరు రిజర్వాయర్ కింది భాగంలో సాగర్ ఎడమ కాలువకు పడిన భారీ గండ్లుకు సకాలంలో మరమ్మతులు చేపట్టడంలో అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఖమ్మం జిల్లాలో 2.5 లక్షల ఎకరాల ఆయకట్టులో పంటలు ఎండిపోయే ప్రమాదం దాపురించిందని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పేర్కొన్నారు. సాగర్ కాలువ గండ్లు తక్షణమే పూడ్చి సాగునీరు విడుదల చేయాలని, అతి భారీ వర్షాలకు దెబ్బతిన్న ఆహార పంటలకు ఎకరాకు 25000, వాణిజ్య పంటలకు 25000 వేల రూపాయలు, వరదతో కోతకు గురైన, ఇసుక మేటలు వేసిన ఎకరాకు 50000 వేల రూపాయలు పరిహారం అందించాని డిమాండ్ చేస్తూ శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతులు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చింత నిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో బొంతు రాంబాబు మాట్లాడుతూ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా సకాలంలో గండ్లు పూడ్పింపలేదన్నారు. సకాలంలో పనులు ప్రారంభం చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో వైరా, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాల పరిధిలో పంటలకు గోదావరి జలాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సాగర్ ఆయకట్టు పరిధిలో పాలేరు పాత కాల్వ, సాగర్ ఎడమ కాలువ తేడా తెలియకుండా రైతులను మభ్య పెట్టే ప్రకటనలు చేయడం సరికాదన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం లో జూన్ మాసంలో వరి పంట వెదజల్లే పద్ధతిలో సాగు చేయడం వలన ఇప్పటికే 90 రోజులు దాటి పొట్ట దశలో ఉండి భారీ నష్టం జరుగుతుందని, ఎకరాకు 25 నుంచి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టారని, పంటలు కళ్ళముందు ఎండిపోతా ఉంటే దిక్కుతోచని పరిస్థితుల్లో సాగునీరు కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. తక్షణమే మరమ్మతులు పూర్తిచేసి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ట్రాన్స్ఫారాలకు సకాలంలో మరమ్మతులు చేపట్టి వ్యవసాయ విద్యుత్‌కు ఆటంకం లేకుండా సరఫరా చేయాలని కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, వరదల్లో నష్టపోయిన రైతులకు నేటికీ పరిహారం అందించలేదని అన్నారు. పెసర పంట తప్ప ఇతర పంటలను పరిహారం జాబితాలో చేర్చలేదని, జిల్లావ్యాప్తంగా వాగులు వంకలు సమీపంలో దెబ్బతిన్న పత్తి ,వరి పంటలను పరిహారం జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు, వాసిరెడ్డి ప్రసాద్, దగ్గి కృష్ణ, రచ్చా నరిసింహారావు, తాళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్ ,కొల్లేటి ఉపేందర్, కూచిపూడి మధు, అయినాల రామలింగేశ్వర రావు, శీలం సత్యనారాయణ రెడ్డి, నల్లమోతు మోహన్ రావు, పారుపల్లి శ్రీనాథ్, కొత్తా సీతారామయ్య, ఎర్రబోయిన గోవింద్, కళ్యాణపు కృష్ణయ్య, రాచబంటి బద్రిన్న, యనమద్ది రామకృష్ణ, చింత నిప్పు నరసింహారావు,మాడపాటి రామారావు, ఎస్ కె బాబు, నర్సింహారావు దుగ్గిన్ని అజయ్ తదితరులు పాల్గొన్నారు

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కి వినతి

సాగునీరు విడుదల చేయాలని పంట నష్టపరిహారం చెల్లించాలని విద్యుత్ ట్రాన్స్ఫారాల రీప్లేస్మెంట్ వెంటనే చేయాలని తదితర డిమాండ్లతో రైతు సంఘం బృందం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కలిసి వినతిపత్రం అందించింది. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సకాలంలో నిర్వహించేందుకు రోజువారి పర్యవేక్షణ చేస్తామని, మిగతా సమస్యలు పరిష్కరించి రైతులు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

రోప్ వే ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన కలెక్టర్

ఖమ్మం, సెప్టెంబర్ 20(మనం న్యూస్)ః ఖమ్మం ఖిల్లాపై సందర్శకులు, పర్యాటకులు సౌకర్యవంతంగా వెళ్లే విధంగా రోప్ వే ఏర్పాటుకు గాను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పర్యాటక శాఖ, రెవెన్యూ, సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం స్థల పరిశీలన చేశారు. ఖమ్మం ఖిల్లా ప్రాంతం పర్యాటక ప్రదేశంగా తీర్చి దిద్దడం లో భాగంగా జాఫర్ బావి పునరుద్ధర ణతో పాటు, పర్యాటకులు సురక్షిత ంగా ఆహ్లాదకర వాతావరణంలో ఖి ల్లా పైకి వెళ్లి సందర్శించే విధంగా రోప్ వే ఏర్పాటుకు గాను జాఫర్ ఉద్ దౌల మెట్ల బావి వద్ద, ఖిల్లా మెట్ల వద్ద ఉన్న స్థలాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోప్ వే ఏర్పా టుకు, పార్కింగ్ ఏర్పాటుకు ఎంత మే రకు స్థలం అవసరం ఉంటుంది, ఏర్పాట్ల నిమిత్తం ఎక్విప్మెంట్ తరలిం చేందుకు రవాణాపై సంబంధిత అధి కారులతో చర్చించారు. ఈ స్థల పరిశీ లనలో కలెక్టర్ వెంట జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, వైజా గ్ రోప్ వే కన్సల్టెంట్ కన్వీనర్ వెంక ట్, కన్సల్టెంట్ రామకృష్ణ, అధికారు లు, తదితరులు ఉన్నారు.

పిఆర్‌టియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మణిరాజు

నల్లగొండ,సెప్టెంబర్ 20 (మనం న్యూస్) ః పి ఆర్ టి యు తెలంగాణ నల్గొండ జిల్లా కమిటీకి వర్కింగ్ ప్రెసిడెంట్ గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏపీ లింగోటంలో పనిచేయుచున్న ఆది మల్ల మణిరాజు ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు గార్ల పాటి ఉమాకర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసినారు. అదే మాదిరిగా సంఘ ని యమాలను పాటిస్తూ సంఘ అభివృ ద్ధికి కృషి చేయాలని కోరినారు. ఈ సందర్భంగా ఆదిమల్ల మణిరాజు మా ట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమి ంచుటకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ శుక్రవారం నుండి సంఘ అభివృద్ధికి మరియు సంఘ సభ్యుల యొక్క సమస్యలను పరిష్కరించడంలో పెద్దల సహకారంతో ముందుంటానని తెలియజేస్తున్నాను.

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన
- బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి. సమావేశం నిర్వహించిన కలెక్టర్

ఖమ్మం, సెప్టెంబర్ 20 (మనం బ్యూరో)ః ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించి, వాటిని విజయవంతం చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి. సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రుణమాఫీ జరిగిన రైతులకు సదరు ఫలితం దక్కేలా రుణాలు రెన్యువల్ చేయడం, వరద బాధితులకు వస్తున్న సహాయ సొమ్ము లావాదేవీలు త్వరితగతిన పూర్తి చేయడంలో బ్యాంకర్ల పని తీరును కలెక్టర్ ప్రశంసించారు. బ్యాంకర్ల సహకారంతో వరద బాధితులకు ప్రభుత్వ సహాయం త్వరగా అందించామని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు బ్యాంకర్లు సహకరించాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద యూనిట్ల గ్రౌండింగ్ విజయవంతంగా చేశామని, ప్రస్తుతం గ్రౌండ్ చేసిన యూనిట్లకు అవసరమైన సహాయ సహకారాలు, సలహాలు, ఆర్థిక అక్షరాస్యత అందించాలని కలెక్టర్ సూచించారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద యూనిట్లు ఏర్పాటు చేసిన స్వశక్తి మహిళా సంఘాలతో బ్యాంకర్లు అవగాహన కార్యక్రమం చేపట్టి ఖాతాల నిర్వహణ, ప్రభుత్వ పన్నులు, వ్యాపారం నిర్వహణ, విస్తరణకు చేయాల్సిన కృషి, మొదలగు వాటిపై ట్రైయినర్లు వివరించేలా చూడాలని అన్నారు. జిల్లాలో యువత, మహిళలు ముద్రా రుణాలు, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ఉపాధి కల్పన మొదలగు పథకాల ద్వారా ప్రారంభించిన యూనిట్ల స్థితిగతుల సమీక్ష చేయాలని అన్నారు. వ్యవసాయ ఆధారిత యూనిట్ల ఏర్పాటుకు ఆసక్తిగా ఉన్న రైతులకు అవసరమైన సలహాలు అందించాలని అన్నారు. బ్యాంకర్లు క్షేత్రస్థాయిలో నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలను వివరించాలని అన్నారు. మండల సమాఖ్య సంఘాలతో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, రుణ మాఫీకి సంబంధించి సాంకేతికత సమస్యలు ఉన్న బ్యాంకు ఖాతాల వివరాలను సంబంధిత బ్యాంకు మేనేజర్ లు అప్ డేట్ చేయాలని అన్నారు. రుణమాఫీ పూర్తయిన రైతులకు పంట రుణాలు జారీపై దృష్టి సారించాలని అన్నారు. చిన్న సూక్ష్మ తరహా పరిశ్రమల ఏర్పాటుకు బ్యాంకర్లు సంపూర్ణంగా సహకరించాలని, ముద్ర రుణాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకొని రుణ పరిమితి పెంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజలలో ఆర్థిక అక్షరాస్యత పెంచే దిశగా క్యాంపులను విస్తృతంగా నిర్వహించాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డీవో ఆర్. సన్యాసయ్య, ఎల్డిఎం శ్రీనివాస్ రెడ్డి, ఎస్బిఐ ఆర్ఎం లింగ స్వామి, యుబిఐ ఏజిఎం సుధాకర్, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ముంపు బాధిత విద్యార్థులకు యస్‌బిఐటి ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

ఖమ్మం, సెప్టెంబర్ 20(మనం న్యూస్)ః ఇటీవల ఖమ్మంలో వరదలలో సర్వం కోల్పోయిన విద్యార్థులకు తమ వంతు బాధ్యతగా పుస్తకాలను పంపిణీ చేసినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రకృతి వైపరిత్యాలు విద్యకు ఆటంకం కాకూడదనే సదుద్దేశంతో తమ కళాశాల విద్యార్థుల సహకారంతో స్థానిక జలగం నగర్ లోని జిల్లా పరిషత్ పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశామని కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు 'సామ్సన్' యస్.బి.ఐ.టి. చైర్మన్ గుండాల కృష్ణకి విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాధాలు తెలుపుతూ ఇబ్బందులలో ఉన్న తమ విద్యార్థులను ఆదుకోవడము ఎంతో అభినందనీయమని అన్నారు. తమ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో గత వారం అన్నధానం నిత్యవసర సరుకుల వితరణ, పలు పాఠశాలలో పుస్తకాల పంపిణీ చేపట్టామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. తమ విద్యార్థులు చేపట్టిన ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గుండాల ప్రవీణ్, అధ్యాపకులు లక్ష్మీపతి తమకు సహకరించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, జి, ప్రవీణ్ కుమార్, డాక్టర్ జె. రవీంద్రబాబు, డాక్టర్ యన్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ కు పకడ్బందీ చర్యలు

- స్వశక్తి మహిళా సంఘాల బ్యాంక్ లింకేజీ రుణ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి
- ఎన్.పి.ఏ 1.5% లోపు ఉండే విధంగా చూసుకోవాలి
- ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం అమలుపై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, సెప్టెంబర్ 20 (మనం ప్రతినిధి) : జిల్లాలో ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం అమలు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద నిర్దేశించిన 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి మండలాల వారీగా పురోగతి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మన జిల్లాలో మొత్తం 8569 వ్యాపార యూనిట్ల ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 3791 యూనిట్ల ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాడి పశువులు, మీ సేవా కేంద్రాలు, కుటీర పరిశ్రమలు, పౌల్ట్రీ, ఆహార శుద్ధి కేంద్రాలు, సోషల్ మొబిలైజేషన్ మొదలగు రంగాలలో మహిళలు వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన సలహాలు ఇతర సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం అందిస్తుందని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 2156 కుటీర పరిశ్రమలు, 6 ఆహార శుద్ధి కేంద్రాలు, 141 పౌల్ట్రీ యూనిట్లు, 4 పౌల్ట్రీ మదర్ యూనిట్లు, 1484 సోషల్ మొబిలైజేషన్ యూనిట్ల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అమ్మ క్యాంటీన్లు, మీసేవ కేంద్రాలు, పాడి పశువుల యూనిట్లు మహిళా సంఘాల ద్వారా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.స్వశక్తి మహిళా సంఘాలకు ప్రస్తుత సంవత్సరం నిర్దేశించిన బ్యాంకు లింకేజీ రుణాలను సకాలంలో అందించాలని అన్నారు. మహిళా సంఘాల ఎన్.పి.ఏ 1.5 శాతం లోపు ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.రవిందర్ రాథోడ్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవికుమార్, డిపిఎం, ఏపిఎంలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

పెద్దపలి, సెప్టెంబర్ 20 (మనం ప్రతినిధి) : అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ తక్షణమే అమలు చేయాలని బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు జాతీయ బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నోమూరి శ్రీధర్ ఆద్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలక్టరేట్ ముందు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నోమూరి శ్రీధర్ మాట్లాడుతూ తక్షణమే కులగణన చేపట్టి స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి విద్యార్థి సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మల్యాల సంజీవ్ గౌడ్, జాతీయ బీసీ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నొమూరి శ్రీధర్, అలువాల రాజేందర్, రంగు రాజేశం, నారగోని శివ కుమార్ గౌడ్, వేల్పుల నాగసూర్య, మేకల సాయి ప్రణయ్, కొక్కుల అభినయ్, దాసరి శ్రీనివాస్, అడ్డగుంట అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

మునుగోడు, సెప్టెంబర్ 20 (మనం న్యూస్) : మునుగోడు మండలంలోని ఊకోండి గ్రామంలో శుక్రవారం రోజున గ్రామం నుండి తాళ్ల వెల్లంల రోడ్డు వరకు బీటీ రోడ్డు పులిపలుపుల ఉకోండి ఎక్స్ రోడ్డు నుండి మొదలు పెట్టారు. గ్రామాల అభివృద్ధికి బీటీ రోడ్లు మంజూరు చేయడం హర్షనీయమన్నారు. అనంతరం గ్రామ పెద్దలు యువకులు నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో. సర్పంచ్ నడుంపల్లి యాదగిరి, ఎక్స్ ఎంపీపీ మేడి నాగలక్ష్మి యాదగిరి, మాజీ సర్పంచ్ నిమ్మల స్వామి, ఉప సర్పంచ్ ఎర్రమధ వెంకన్న,మాధగోని దేవలోకం, భీమగోని స్వామి, మాధగోని రుషి గౌడ్, భీమగోని ముత్యాలు, బోయపల్లి యాదయ్య, బోయపల్లి వెంకన్న, బోయపల్లి శంకర్, దొడ్డి నాగరాజు, జాల అంజయ్య, కొయ్యడి మధు, తదితరులు, పాల్గొన్నారు.

బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో విద్యార్థికి పాముకాటు

- గురుకులాలను పట్టించుకోని ముఖ్యమంత్రి
- బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్

సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 20(మనం న్యూస్):రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలి పల్లి బీసీ వెల్ఫేర్ హాస్టల్లో ఆరవ తరగతి విద్యార్థికి పాము కాటు వేయడంతో అస్వస్థతకు గురయ్యాడు. దీంతో వెంటనే విద్యార్థి రమావత్ రోహిత్ ను ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్, ఎస్ టి సెల్ జిల్లా నాయకుడు అజ్మీర తిరుపతి నాయక్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్న గురుకులాల పరిస్థితి పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని గురుకులాలను పట్టించుకున్న నాధుడే రాష్ట్రంలో కరువైపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖను చూసుకునే మంత్రి ఇంతవరకు రాష్ట్రంలో లేకపోవడం అత్యంత బాధాకరమని విద్య శాఖను నిర్వీర్యం చేసేందుకే మంత్రిని నియమించలేరని అన్నారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కనీస సౌకర్యాలు కూడా లేవని అన్నారు. జగిత్యాల జిల్లాలో పాముకాటుకు గురై ఒక విద్యార్థి చనిపోగా, దుమాల ఏకలవ్య గురుకుల పాఠశాలలో ఎలుకలు విద్యార్థులను కాటు వేసిన ఘటనలు మరువకముందే గాలిపెల్లి బిసి వెల్ఫేర్ హాస్టల్లో విద్యార్థి పాముకాటుకు గురవడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గురుకులాలలో సరైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి మండల అధ్యక్షుడు సయ్యద్ జుబేర్, బీఆర్ఎస్ యువ నాయకులు ములిగే ప్రమోద్ కుమార్, కొర్రి ఆశీర్వాదం, సిరికొండ నాగరాజు, కొర్రి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కఠిన చర్యలు చేపట్టాలి

వీణవంక, సెప్టెంబర్ 20 (మనం న్యూస్) : బహిరంగ ప్రదేశాల్లో సామాజిక మాధ్యమాలకు సంబంధించిన రీల్స్ చేసే విషయంలో యువత తీరు మారడం లేదని మండలంలోని రెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జున్నూతుల మధుకర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతులు సైతం బహిరంగ ప్రదేశాల్లో, రైల్వే, మెట్రో స్టేషన్‌లలో రహదారులు, చెరువులు, నదులు, బ్రిడ్జిల అంచులపై నిలబడి వీడియోలు తీసి యూట్యుబ్‌లో పోస్టులు చేయడం జరుగుతుందని, పోలీసులు, పెద్దవాళ్లు పలుమార్లు హెచ్చరించినా పెడచెవిన పెడుతూ కొందరు ప్రాణాలు కొల్పోతున్నారని మరికొందరు ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో రీల్స్ చేసే వారిపై పోలీసులు కఠినచర్యలు తీసుకుంటూ భారీ జరిమాన విధించాలని కోరారు.

అంగన్‌వాడీల ద్వారా చిన్నారులకు మనోవికాసం

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 20 (మనం న్యూస్):ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల మనోవికాసం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం సభ, పోషణ మాసోత్సవం కార్యక్రమాల్లో భాగంగా హుజూరాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ కు ధీటుగా అంగన్వాడీలో చక్కటి భోధన ఉంటుందని, అందుకు పెద్ద పాపయ్యపల్లి అంగన్వాడీ కేంద్రాలు ఆదర్శమని తెలిపారు. ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఖరీదుతో కూడిన స్కానింగ్ వంటివి ప్రభుత్వాసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మాతృ మరణాలు పరిశీలిస్తే సమయం ప్రకారం వైద్య పరీక్షలు చేయించుకోకపోవడం వల్ల మరణించిన వారి సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. గర్భిణీ ఆరోగ్య పరిస్థితి గురించి స్థానిక ఆరోగ్య కార్యకర్త, అంగన్వాడి, ఏఎన్ఎం సిబ్బందికి ఎక్కువగా అవగాహన ఉంటుందని, వారి సమక్షంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కావడం మంచిదని సూచించారు. ప్రతి మంగళ, గురువారాల్లో ఆరోగ్యం మహిళ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మూడు నెలలకు ఒకసారి మహిళలు తప్పక ఆరోగ్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేయించుకోవాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమం పై ప్రజలకు అవగాహన ఉండాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో శుక్రవారం శుభ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆశ, ఏఎన్ఎం, అంగన్వాడి సిబ్బంది గ్రామంలోని పిల్లలందరికీ సమయం ప్రకారం టీకాలు వేయించేలా చూడాలని ఆదేశించారు. మహిళలకు ఎటువంటి సమస్యలు ఉన్న శుక్రవారం సభలో ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.అనంతరం గర్భిణీలకు సీమంతం చేసిన కలెక్టర్ గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రవి, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, సిడిపిఓ సుగుణ, తహసిల్దార్, ఎంపీడీవో పాల్గొన్నారు.

రెండవ విడతదళిత బంధు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం

- నిధులు మంజూరు కొరకు కృషి చేస్తా

జమ్మికుంట, సెప్టెంబర్ 20 (మనం న్యూస్):దళిత బంధు రెండవ విడత నిధులు మంజూరు చేయాలని జమ్మికుంట పట్టణంలో శుక్రవారం దళిత బంధు సాధన సమితి సభ్యులు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ కి వినతిపత్రం ఇచ్చారు.తొందరగా నిధులు విడుదల చేసి ఆదుకోవాలని వారు కోరారు.ఈ సందర్భంగా వోడితల ప్రణవ్ మాట్లాడుతూ మీ సమస్యను ముఖ్యమంతి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రుల దృష్టికీ తీసుకొని వెళ్లి నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తానని వారికీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర ఇంచార్జ్ అట్రాసిటీ రాష్ట్ర కన్వీనర్ తిప్పారపు సంపత్, సుంకరి రమేష్, గూడెపు సారంగపాణి,పుల్లూరి స్వప్న– సదానందం బోయిని రాజకుమార్ అకినపల్లి సుజాత– భద్రయ్య రాచపల్లి సధయ్య చిలుముల వసంత– రామస్వామి సాలిగంటి సతీష్ బోయిని అంకుస్ నాగిల్ల ఓంకార్ కొంద్రు బిక్షపతి బండారి శంకర్ బత్తుల లక్ష్మణ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండల స్వర్ణకార సంఘం ప్రథమ అధ్యక్షుడు మృతి

చండూరు, సెప్టెంబర్ 20 (మనం న్యూస్) : చండూరు మండల స్వర్ణకార సంఘం ప్రథమ అధ్య క్షుడు 30 సంవత్సరాల పాటు అధ్యక్షుడుగా పని చేసిన చండూరు పట్టణానికి చెందిన మద్దోజు లక్ష్మీనారాయణ చారి వయస్సు (90) సంవత్సరాలు శుక్రవారం ఆయన నివాసంలో మృతి చెందారు. ఆయన మృతి పట్ల చండూరు పట్టణ మండల స్వర్ణకారులకు ఇది తీరనిలోటని వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ వారికి నివాళులు అర్పించిన చండూరు మండలం స్వర్ణకారులు.

గణనాధునికి పూజలు నిర్వహించిన చింతల వెంకటేశ్వర్ రెడ్డి

భువనగిరి, సెప్టెంబర్ 20 (మనం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతరం గ్రామంలోని బజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధునికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భువనగిరి మండలం అనంతరం గ్రామంలో బజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని వద్దకు యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్ర ప్రారంభం చేసిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ గణపతి నవరాత్రులు ముగించుకొని గంగమ్మ గుడిలోకి శోభాయాత్రగా బయలుదేరుతున్న సందర్భంగా ఈ ప్రాంతంలో వర్షాలు బాగా పడి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలందరూ ఆ గణపతి ఆశీస్సులతో మంచిగా ఉండాలని అన్నారు. ఆయన వెంట భువనగిరి పిఎసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ చింతల వెంకటరెడ్డి, కుతాడి సురేష్, వల్లపు విజయ్, బజరంగ్ యూత్ అసోసియేషన్ సభ్యులు దండ బోయిన బాలరాజ్, శ్రీనివాస్ శర్మ, మురళి, సుధా, అఖిల్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

బాలింత మృతి

- వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బాధిత కుటుంబ సభ్యుల ధర్నా
- పెద్దమనుషుల జోక్యంతో విరమణ

మిర్యాలగూడ, సెప్టెంబర్ 20 (మనం న్యూస్) : వైద్యుల నిర్లక్ష్యం కారణంతోనే తన భార్య మృతి చెందిందని ఆరోపిస్తూ భర్తతో పాటు బంధువులు, కుటుంబ సభ్యులు ఓ ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట సుమారు గంటకు పైగా ధర్నా చేసిన సంఘటన శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని చర్చి రోడ్డులో చోటు చేసుకుంది. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని వాటర్ ట్యాంక్ తండాకు చెందిన ధనావత్ రాజేష్ భార్య మౌనిక గర్భం దాల్చిన నాటి నుంచి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ క్రమంలో ఈనెల 14వ తేదీన ఆస్పత్రిలో టెస్ట్ లు చేసిన అనంతరం అడ్మిట్ అయినట్లు చెప్పారు. ఇదే క్రమంలో ఈనెల 15 న సాయంత్రం ఆపరేషన్ చేయగా సదరు మౌనిక బాబుకు జన్మనిచ్చిందని తెలిపారు. బీపీ పెరుగుతూ చివరకు ఫిట్స్ వచ్చాయని... మరో ప్రయివేట్ హాస్పిటల్ కు వెళ్తామన్న అడ్మిట్ చేసుకున్న ప్రైవేట్ ఆస్పత్రి వర్గాలు సహకరించక తన భార్య చనిపోయిందని భర్త రాజేష్ ఆరోపించారు. న్యాయం చేస్తామని పెద్దమనుషుల జోక్యంతో ధర్నా విరమించినట్లు స్థానికులు తెలిపారు.

మానసిన ఉల్లాసానికి క్రీడలు దోహదం

మహాదేవపూర్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్) : మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని మాజీ ఎంపీపి గురుసింగ బాపు అన్నారు. మహాదే వపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎస్ జి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో అండర్ 14,17బాలబాలికల విభాగల్లో క్రీడలు నిర్వహించారు ఈ క్రీడా పోటీల్లో విజే తలుగా నిలిచిన జట్ల కు మాజీ ఎంపీపి గురుసింగా బాపు సహకారం తో బహుమ తులు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిద్యార్థిని విద్యార్థుల కు క్రీడ లు శారీరక మానసిన దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు. గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీ నర్ పూర్ణిమ, జిల్లా కార్యదర్శి సిరంగి రమేష్, ప్రధానోపాధ్యాయులు సరిత, కళ్యాణి సరావత్ సుల్తానా పి ఆర్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్, శరత్, నాగేశ్వరావు డి టి ఎఫ్ మండల బాధ్యులు మడక మధు, సారంగపాణి, విజయలక్ష్మి, కార్తీక్, సులోచన, రాంబాబు, అజయ్, మహేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తిమ్మాపురం సిపిఎం గ్రామ శాఖ 6వ మహాసభ

- రెండోసారి సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తుమ్మల సత్యనారాయణ రెడ్డి
- కమ్యూనిస్టులే ఈ దేశానికి దిక్సూచి
- వేముల బిక్షం సిపిఎం మండల కార్యదర్శి

ఆత్మకూరు(ఎం), సెప్టెంబరు 20 (మనం న్యూస్) : ఆత్మకూర్ (ఎం)మండలం తిమ్మాపురం శుక్రవారం రోజున గ్రామ శాఖ 6 వ మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం గారుహాజరైనారు. దేశ రాజకీయాల గురించి క్లుప్తంగా వివరించారు. కమ్యూనిస్టుల యొక్క గొప్పతనం విశిష్టత వారు చేసిన త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని, ప్రస్తుత రాజకీయాలపై అవగాహన కల్పించడం జరిగింది. ప్రజా సమస్యలపై నిరంతరం పోరా టం చేయాలని వేముల బిక్షం అన్నారు. గ్రామంలో భవిష్యత్తులో పార్టీ, ప్రజా సంఘాల నిర్మాణం కోసం తమ వంతు బాధ్యతగా రాబోయే ఎన్నికల్లో పోటీ చేసి గెలిపించే ప్రయ త్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రచ్చ గోవర్ధన్, నోము ల నర్సిరెడ్డి పాల్గొన్నారు.

87 కేసులలో జరిమానాలు విధించిన న్యాయమూర్తి

హుజూర్ నగర్, సెప్టెంబర్20(మనం న్యూస్) : జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలోని 87 పలుకేసుల లోని నిందితులు తమ నేరాలు అంగీకరించడంతో వారికి శుక్రవారం హుజూర్ నగర్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ జరిమానాలు విధిస్తూ తీర్పులు వెలువరించారు.అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపిన 74 కేసులలోని నింది తులకు,వివిధ నేరాలకు పాల్పడిన 13 కేసులలోని నిందితులు తమ నేరాలను అంగీ కరించటంతో 87 కేసులకు మొత్తం రూ.1,88,200/–రూపాయల జరిమానాలు విధిం చారు, జరిమానాల పైకాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని న్యాయమూర్తి మారుతీ ప్రసాద్ ఆదేశించారు.

మనం

సుపరిపాలన బిజెపితోనే సాధ్యం

భూపాలపల్లి, సెప్టెంబర్ 20(మనం న్యూస్) : సుపరిపాలన బీజేపీ తోనే సాధ్య మని దొంగల రాజేందర్ అన్నారు.శుక్రవారం భూపాల్ పల్లి జిల్లా కార్యాలయంలో బిజెపి రూరల్ కన్వీనర్ విప్లవ కుమార్ రెడ్డి అధ్యక్షతన శక్తికేంద్రం ఇన్చార్జులు బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రూరల్ ఇంచార్జ, జిల్లా సభ్యత్వం సహ ప్రముఖ్ దొంగల రాజేందర్ మాట్లాడుతూ మంచి పరిపాలన బిజెపితోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్రంలో సుపరిపాలన అం దాలంటే బిజెపి అధికారంలోకి రావాలని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ టిడిపి టిఆర్ఎస్ పార్టీలు అధికారాన్ని చేపట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఓటు బ్యాంకు రాజకీయాలతో మోసం చేశాయని అన్నారు. ఉచిత పథకాల పేరుతో అధికా రంలోకి వస్తు రాష్ట్రాన్ని అప్పుల్లో నెట్టారన్నారు. కనీసం ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిని ఈ పార్టీలు తెచ్చాయన్నారు ఇప్పటి కైనా తెలంగాణ రాష్ట్రం అభివృ ద్ధి చెందాలంటే బిజెపి అధికా రంలోకి రావాలని అన్నారు. అవినీతి అక్రమాలతో నిండి పోయిన కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల్లో ఉన్న మేధావులు విద్యావంతులు ఆ పార్టీలకు రాజీనామా చేసి వెంటనే బిజెపిలో సభ్యత్వం తీసుకోవా లని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి మంచి పరిపాలన అందివ్వడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని బిజెపి సభ్యత్వం ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివరాత్రి వేణు , రవి రాజా, మామిడి చెట్టు స్వామి, తుమ్మేటి దామోదర్ రెడ్డి, దారురి మహేందర్, జంజర్ల సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేటినుండి పీపుల్స్ వార్ ఆవిర్భావ దినోత్సవాలు

- నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో పోలీసుల నిఘా

మహాదేవపూర్,సెప్టెంబర్ 20(మనం న్యూస్) : పీపుల్స్ వార్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం నేపథ్యంలో రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు నిఘా పటిష్టం చేశా రు. పీపుల్స్ వార్ పార్టీ ఆవిర్భవించి నేటితో ఇరువై సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రాష్ట్ర సరిహద్దు నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో పోలీసులు ముమ్మర గాలి ంపు చర్యలు చేపట్టారు. జిల్లాలోని మహాదేవపూర్. పలిమేలా మండలాల్లో అడుగడుగునా పోలీసులు తనిఖీలు చేపట్టారు. అను మానిత వ్యక్తులను విచారించి వదిలి పెడుతున్నారు.ఈ నేపథ్యంలో మహాదేవపూర్ సిఐ రాంచంద్ర రావు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు.శుక్రవారం పలిమేల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు,రికార్డులను పరిశీలించారు. విధుల పట్ల పోలీసులు సలసత్వం వహించవద్దని సూచించారు. నక్సల్ ప్రభావిత ప్రాంతం కావడంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. గోదా వరీ పరివాహక ప్రాంతాల్లో మావోస్టులు దాతటానికి అను వున్న ప్రాంతాలైన సర్వాయిపేట, దమ్మురు, బూరుకు గూడెం, ముకు నూర్, నీలంపల్లి, బండారి గుండె, ప్రాంతాల్లో పోలీ సుల నిఘా వుంచారు. అక్కడ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసు కున్నా రు. నిఘా తీవ్రతరం చేయాలని సూచించారు. గోదావరీలో పడవలు నడిపే వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నక్సల్ ప్రభావిత ప్రాంతంలో ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని అన్నా రు. ఆయన వెంట పలిమేల ఎస్ఐ తమాషా రెడ్డి, సివిల్ పోలీసులు స్పెషల్ పార్టీ సిబ్బంది వున్నారు.

సిఎంఆర్ త్వరితగతిన పూర్తి చేయాలి

- కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి,సెప్టెంబర్ 20(మనం న్యూస్) : మిల్లర్లు సిఏం ఆర్ డెలివరిని త్వరి త గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హా లులో రైస్ మిల్లర్ల, పౌర సరఫరాల అధికారులతో సిఏం ఆర్ డెలి వరి గురించి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలె క్టర్ మాట్లాడుతూ మిల్లర్లు సిఏంఆర్ డెలివరిని త్వరిత గతిన పూర్తి చేయాలని, ప్రభుత్వం ఈ నెల 30 వ తేదీ వరకు సమయం ఇచ్చిం దని పెండింగ్ సిఎంఆర్ డెలివరిని పూర్తి చేయాల ని అన్నారు.ప్రతి రోజు క్రమం తప్పకుండా మిల్లింగ్ జరగాలని నిర్ణీత సమయానికి సిఎంఆర్ డెలివరి పూర్తి చేయాలని ఆదేశించారు.సిఎంఆర్ డెలివరి చేయని మిల్లులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని100 శా తం సిఎంఆర్ డెలివరి చేయని మిల్లులకు ఖరీఫ్ ధాన్యాన్ని కేటా యించడం జరగదని పేర్కొన్నారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు తప్ప నిసరిగా మార్కెటింగ్ లైసెన్సులు పొందాలని లేని యెడల మిల్లులు ట్యాగింగ్ చేయడ ంలో ఇబ్బందులు వస్తాయని తెలిపారు.ఈ కార్య క్రమంలో పౌర సరఫరాలసంస్థ మేనే జర్ రాములు, పౌర సరఫ రాల అధికారి శ్రీకాంత్, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్ళకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

- కలెక్టర్ రాహుల్ శర్మ

భూపలపాల్లి,సెప్టెంబర్ 20(మనం న్యూస్) : వానాకాలం ధాన్యం కొనుగోళ్ళకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై వ్యవసాయ, పౌర సరఫరాలు, సహకార, గ్రామీణాభివృద్ధి శాఖ, తూని కలు, కొలతల శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 వానాకాలం ధాన్యం కొనుగో లుకు సన్నదం కావాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలె త్తకుండా చూడాలని కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు , టార్పాలిన్స్, గన్ని బ్యాగులు, తేమ సాంద్రత కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో సన్నరకం ధాన్యం ఎక్కువ సాగుచేసారని తెలిపారు. ఈ సంవత్స రంలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవ కాశం ఉందని అందులో 1.40 వేల మెట్రిక్ టన్నులు సన్నరకం ధాన్యం, 60 వేల మెట్రిక్ టన్నుల దొడ్డురకం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గత సంవత్సరం 187 కొనుగోలు కేంద్రా

లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సంవత్సరం వ్యవసాయ శాఖ అధికారులు ఆయా మండలాల వారీగా ధాన్యం పండించిన రైతులు వివ రాల నివేదిక అందించాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారుల నివే దిక ఆదారంగా కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని సూచించారు. ఎలక్ట్రానిక్ కాంటాలు ఉపయోగించాలని ధాన్యం తూకం విషయంలో అవకతవకలు జరగకుండా చూడాలని తూనికలు, కొలతల శాఖ అధికా రి తనిఖీలు నిర్వహించి సీల్స్ పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలో పం డించిన ధాన్యం మిల్లింగ్ చేసేందుకు మిల్లులను ట్యాగింగ్ చేయాలని తెలి పారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేసిన ధాన్యం మి ల్లులకు రవాణా చేసేందుకు సౌకర్యం కల్పించాలని రవాణాశాఖ అధికా రులకు సూచించారు.అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ధాన్యం నిలువ చేయడానికి అనుకూల స్థలాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా ఎంచుకోవాలని సూచించారు. ధాన్యం రవాణా, ట్రాక్ షీట్ విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని, రైతులు దళారులను నమ్మి మోసపోకు ండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయాలు చేసే విధంగా తగు సూచనలతో కూడిన కరపత్రాలను, ఫ్లెక్సీలను , గ్రామాలలో ఏర్పా టు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్రమాలకు, తక్కువ ధరకు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొను గోలు కేంద్రాలలో సన్నరకం ధాన్యం, దొడ్డురకం ధాన్యం రాసులను వేరు వేరుగా నిల్వ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్ చా ర్జులకు కొనుగోలు ప్రక్రియపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలి పారు.ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, పౌర సరఫరాల అధికారి శ్రీకాంత్, సహకార అధికారి శైలజ, తూనికలు కొలత ల అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

టేకుమట్ల, సెప్టెంబర్ 20 (మనం న్యూస్) : మండలంలోనిపలు గ్రామాల లో ఇటీవల మృతి చెందిన మృతుల కు టుంబాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణ రావు పరామర్శి ంచారు. వెలిశాల గ్రామానికి చెందిన బొడ్డు సమ్మ య్య .పంగి డిపల్లి గ్రామా నికి చెందిన కాం గ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోశాని మహేందర్ తల్లి, గరిమిళ్ళపల్లి గ్రామానికి చెందిన సార మ్మ బండపల్లి గ్రామానికి చెం దిన నూకల రాజయ్య.లు ఇటీవల వివిధ కారణాలతో మరణించడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మృతుల కుటుంబాలను పరా

మర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలు సుకుని సంతాపం వ్యక్తం చేశా రు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్,మాజీ జడ్పీ టిసి పులి తిరుపతి రెడ్డి,ప్రధాన కార్య దర్శులు దాసా రపు సదానందం,బండి రవీంద ర్.పొన్నం సాంబయ్య.ఉపాధ్యక్షుడు మాధం కొముర య్య,మోతే రాజమౌళి. మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్.కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బొడ్డు తిరుపతి,బీసీ సెల్ మండల అధ్యక్షుడు తోడేటి కుమార్. వీవ ర్స్ జిల్లా అధ్యక్షుడు ఆడెపు సంపత్,బొల్లికొండ రాజయ్య, చిట్యా ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లబెల్లి విజేం దర్,నాయకులు కత్తి సంపత్,తోట గట్టయ్య, సట్ల కొమురయ్య ,సంగి రవి,కొయ్యల చిరంజీవి,కూర రాజిరెడ్డి,గునిగంటి మహేం దర్, వంగ నరేష్.దొ ంతుల శ్రీనువాస్, అమ్ము తిరుపతి.వంగ కుమారస్వామి.కోరే చం ద్రమౌళి,స్వామి రా వు, రామారావు. మాదాసి మహేందర్,పంజాల రవి.పొన్నం తిరుప తి.అందె కుమార్, తీగల మల హలరావు. అబ్బ అశోక్. తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధికి పలువురు విరాళాలు అందచేత

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): వరద బాధితుల స హాయం కోసం ముఖ్యమంత్రి సహా యనిధికి దాతలు విరాళాలు అందిస్తు న్నారు. ఇబ్రహీంపట్నంనకు చెందిన శ్రీ ఇందు గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇ న్స్టిట్యూషన్స్ చైర్మన్ వెంకట్ రావు 10 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవ ంత్ రెడ్డి కి అందజేసారు. వరద బాధి తుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి కోటి ఇరవై ఐదు లక్షల చెక్కును భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ సీఎంకి అందజేసారు.

పెండింగ్ ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తాం

నల్గండ,సెప్టెంబర్ 20(మనం న్యూస్) : నల్గొండ జిల్లాలోని ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టుకు నెలవారిగా క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యు త్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.శుక్రవారం అయన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకు మార్ రెడ్డి, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్రస్థాయి ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి నల్గొండ, మహబూబ్నగర్ జిల్లా లకు సాగునీరు అందించనున్న మన్నేవారిపల్లి వద్ద ఉన్న ఎస్ఎల్‌బిసి సొరంగంను పరిశీలించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎస్ఎల్‌బిసి టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రతినెల రూ. 14 కోట్లు అవుతాయని,ఇరిగేషన్ శాఖ అధికారుల అంచనాల మేరకు ప్రతినెల క్రమం తప్పకుండా రూ.14 కోట్ల నిధులను ఆర్థిక శాఖ ద్వారా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఒక క్యాలెండర్ ను ఏర్పా టు చేసుకొని టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. అంతేకాక డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ను సైతం పూర్తి చేసా మని, భువనగిరి, నియోజకవర్గంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు,అచ్చంపేట నియోజకవర్గంలోని అచ్చంపేట లిఫ్ట్ ఇరి గేషన్ పథకాన్ని చేపడుతామని తెలిపారు.నల్గొండ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి నల్గొండ జిల్లాను సస్య శ్యామలం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. అలాగే బ్రాహ్మణ వెల్లేముల,ధర్మారెడ్డి కాలువ, పిల్లాయి పల్లి కాలువ, బునియాధిగాని కాలువలను పూర్తి చేస్తామని చెప్పారు. అంతేకాక ఆయా ప్రాజెక్టుల కింద పెండింగ్లో ఉన్న ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలకు సైతం ప్రాధాన్యత నిచ్చి పరిష్కరిస్తామన్నారు. నీళ్ల కోసం తెచ్చుకున్న రాష్ట్రంలో ప్రాజెక్టులను పూర్తి చేయడమే తమ ధ్యేయమని ,అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులను విభజించుకొని నిధులను మంజూరు చేసి వాటి పూర్తికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ఎస్ఎ ల్‌బిసికి సంబంధించిన మిషన్ రిపేరికి అమెరికాకి వెళ్లి బేరింగ్ తెచ్చేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, అంతే కాక 42 కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేశామని ఆయన తెలిపారు. టన్నెల్ పనులను చేస్తూనే టన్నెల్ పనులకు సంబంధం లేకుండా సాగునీరు వచ్చే లిఫ్ట్ ఇరిగేషన్లకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ ఫారెస్ట్ క్లియరెన్సును పూర్తి చేయాలని, అలాగే నాగార్జునసాగర్ ప్రాజక్ట్ లెఫ్ట్ కెనాల్ లైనింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. హై లెవెల్ కెనాల్ కు సంబంధించి భూసేకరణ,అటవీ భూముల అనుమతి వంటి వాటికి ప్రత్యేక అంచనాలను రూపొందించి పంపాలని ఇరిగేషన్ శాఖ అధికారులతో కోరారు.నక్కలగండి,ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వంటి వాటికి ఒకే ఫైల్లో ప్రతిపాదనలు పంపిస్తే తక్షణమే మంజూరు చేస్తామని, అలాగే ఎస్ఎల్‌బిసి కి ప్రతినెలా అయ్యే బిల్లులను ఆర్థిక శాఖ నుండి ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తామన్నారు.ఎస్ఎల్‌బిసి ప్రపంచంలోనే అతిపెద్ద గ్రావిటీ కెనాల్ అని, 4 లక్షల ఎకరాలకు నీరందించే ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆలస్యమై ప్రాజెక్టు వ్యయం రూ.4000 కోట్లకు పెరిగిందని అన్నారు. తాము చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమంలో మిగిలిన 30, 40 శాతం ప్రాజెక్టులన్నింటితోపాటు, గత ప్రభుత్వం చేపట్టిన వాటిని సైతం పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్‌బిసి టన్నెల్ పనులకు సవరించిన అంచనాల ప్రకారం రూ. 4400 కోట్ల పెంచి శుక్రవారం జరిగే క్యాబినెట్ మీటింగ్ లో మంజూరు చేస్తామని ప్రకటించారు. సొరంగం పనుల కోసం అయ్యే ఖర్చును ఏజెన్సీకి సాధ్యమైనంత త్వరగా చెల్లిస్తామని స్పష్టం చేశారు.ఎట్టి పరిసి తులలో ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు ద్వారా 2027 సెప్టెంబర్ 20 నాటికి సాగు నీటిని అందిస్తామని ఆయన తెలిపారు. ఇకపై డిండి ప్రాజెక్టుపై ప్రతివారం సమీక్షించాలని ఇరిగేషన్ సెక్రటరీని ఆదేశించారు. ఎస్ఎల్‌బిసి తో పాటు, డిం డి ప్రాజెక్టును సైతం ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేస్తామని అన్నారు.పెండింగ్లో ఉన్న అటవీశాఖ అనుమతులు తీసుకు వచ్చేందుకు ఢిల్లీ స్థాయిలో చర్యలు తీసుకుంటామని ,ఈ విషయమై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని నల్గొండ పార్లమెంటు సభ్యులు రఘువీర్ రెడ్డిని కోరారు. రెండువైపులా యుద్ధ ప్రాతిపదికన సొరంగం తవ్వకం పనులు చేపట్టాలని, డిండి ప్రాజెక్టును ప్రాధాన్యత ప్రాజెక్టుగా తమ ప్రభుత్వం తీసుకుంటుందని, తగిన స్థాయిలో నిధులు ఇచ్చి పూర్తి చేస్తామని తెలిపారు.నల్గొండ జిల్లాలో ఉన్న పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వ , బునియాది గాని కాలు వలు గ్రావిటీ ద్వారా నీటిని అందిస్తాయని, ఈ మూడు కాలువల ద్వారా 365 రోజులు సాగునీరు అందించే అవ కాశాలు ఉన్నందున వీటికి వెంటనే ఆమోదం ఇవ్వాలని ఉపముఖ్యమంత్రితో కోరారు. ఉమ్మడి నల్గొండ జిల్లా లోని అన్ని ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులకు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామన్నారు. నల్గొం డ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులన్ని వేగవంతం చేసేందుకు ప్రత్యేకించి వద్ద సమీక్షను ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. అలాగే అన్ని నియోజకవర్గాలలోని ఇరిగేషన్ పనులను వేగవంతం చేస్తామని చెప్పారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్‌బిసి హై లెవెల్ కెనాల్ కు సంబంధించి మరమత్తులో ఉన్న 4వ పంపును మూడు రోజుల్లో మరమ్మత్తు పూర్తి చేసి తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయసముద్రం ,బ్రాహ్మణ వెల్లెముల కింద భూసేకరణకు సంబంధించి రూ.37 కోట్లను విడుదల చేస్తే రెండు నెలల్లో చెరువులన్నింటిని నింపుతామని ,దీని ద్వారా కట్టం గూరు, నార్కెట్ పల్లి మండలాల్లో సుమారు 70 వేల ఎకరాలు చెరువుల ద్వారా పంటలు పండుతాయని తెలి పారు. ఎఎంఆర్‌పి శాశ్వత పరిష్కారం కాదని గతంలోనే తాను గుర్తించానని,అందుకే ఎస్ఎల్‌బిసి మాత్రమే శాశ్వత పరిష్కారంగా భావించి 2004లో మేనిఫెస్టోలో చేర్పించడం జరిగిందని, శ్రీశైలం నీరు డెడ్ స్టోరేజ్ కి వెళి నప్పటికీ ద్వారా 4 లక్షల ఎకరాలకు నీరు అందించవచ్చు మంత్రి వివరించారు.ఎస్ఎల్‌బిసి ని త్వరితగతిన పూర్తి చేసేందుకు నేలకు రూ.30 కోట్ల నిధులు విడుదల చేయాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. అలాగే నల్గొండ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులను ప్రాధాన్యతపై పూర్తి చేయాలని ,ప్రతి నెల ఎస్ఎల్‌బిసిని సమీక్షించాలని కోరారు.

రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు ఓవర్ ఫ్లో అవుతున్నందున గొట్టిముక్కల, సింగరాజుపల్లి రిజర్వాయర్లను నింపుకోవచ్చని, అలాగే పిళ్లాయిపల్లి కాలువ, బునియాధిగాని కాలువ, ధర్మారెడ్డి కాలువలకు వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు.నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ డిండి ఇతర ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర స్థాయిలో ఫారెస్ట్ క్లియరెన్సుకు ప్రత్యేక అధికారిని నియమించాలని ఇరిగేషన్ శాఖ మంత్రికి సూచించారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నల్గొండ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు పెండింగ్ లో పడ్డాయని తెలిపారు.దేవరకొండ నియోజకవర్గం లో కొత్తగా మూడు లిఫ్ట్ ఇరిగేషన్లు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రితో కోరారు.నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా ఆయకట్టు చివరి భూములకు నీరు అందేందుకు మోటార్లను నియంత్రించాలని అప్పుడే చెరువులను నింపుకోవచ్చని అన్నారు.తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ తుంగతుర్తి ,మద్దిరాల మండలాలలో సాగునీరు అందించేందుకు ప్రతి పాదించిన కేతిరెడ్డి కాలువ 50 ఏళ్లుగా ఎవరు పట్టించుకోలేదని అన్నారు. రూ.13 కోట్లను విడుదల చేస్తే కాలువ లైనింగ్ పూర్తి అవుతుందని తెలిపారు.అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఇదివరకే మంజూరై పరిపాలన అనుమతి వచ్చిందని, త్వరలోనే దానికి శంకుస్థాపన చేయా లని కోరారు.అలాగే తన నియోజకవర్గంలో డిండి ప్రాజెక్టుకు సంబంధించి హై లెవెల్ బ్రిడ్జ్ ని మంజూరు చేయా లని కోరారు.ఒకటవ డిస్ట్రిబ్యూటరీని ఏర్పాటు చేయాలని, పెండింగ్లో ఉన్న భూసేకరణను పరిష్కరించాలని ,అలా గే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీతో పాటు, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు.దేవరకొండ శాసనసభ్యులు బా లునాయక్ మాట్లాడుతూ నక్కలగండి ప్రాజెక్టు కింద ఆర్ అండ్ ఆర్ లో భాగంగా మన్నేవారిపల్లె కింద ఇండ్లు కోల్పోయిన వారికి ఇచ్చినట్లుగానే నష్టపరిహారం ఇవ్వాలని తెలిపారు.అలాగే వివిధ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్టుల కింద భూములు,ఇండ్లు కోల్పోయిన కుటుంబాలలో గతంలో మైనర్లుగా ఉన్నవారు ప్రస్తుతం మేజర్లుగా అయిన ందున వారిని కూడా నష్టపరిహారం, ఉపాధి జాబితాలో చేర్చాలని పేర్కొన్నారు. పెండ్లిపాకుల కాల్వ కింద రీ సర్వే చేయించి అర్హత ఉన్న వారందరికీ ఆర్ అండ్ ఏర్పాటు చేయాలని, అలాగే ఈదులగండిపై సైతం రీసర్వే చేయించి ఆర్ అండ్ ఆర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. సింగరాజుపల్లి రిజర్వాయర్ కు సంబంధించి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, నక్కలగండి కింద ప్రత్యామ్నాయ రోడ్డును ఏర్పాటు చేయాలని అన్నారు. డిండి కింద 400 కుటుంబాలకు పునరావాసం కల్పించాల్సి ఉందని వారికి పునరావాసం కల్పించాలని కోరా రు.నాగార్జునసాగర్ శాసనసభ్యులు జై వీర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న ఫారెస్ట్ క్లియరెన్స్ ను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్ట్ ఇరి గేషన్ కు సవరించిన అంచనాలను తయారు చేస్తున్నారని తెలిసిందని ,ఈ ప్రాంతంలోని రైతులు, గిరిజనులకు ఉపయోగపడే విధంగా నూతన ప్రతిపాదనలు ఉండాలని అన్నారు.మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మిరె డ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న ఇరిగేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.అంతకుముందు చీఫ్ ఇంజనీర్ వి.అజయ్ కుమార్ నల్గొండ జిల్లాలోని ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం ఉమ్మడి జిల్లాలో విద్యుత్ శాఖకు సంబంధించి సమస్య లపై సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,ఎమ్మెల్సీ నర్సిరెడ్డి,రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రశా ంత్ జీవన్ పాటిల్, ఇంజనీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్,నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ మాదావత్ సంతోష్, నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ మిర్యాల గూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, దేవరకొండ ఆర్డిఓ శ్రీరా ములు, ఎస్ ఎల్ బి సి నిర్మాణ సంస్థ జయప్రకాష్ పంకజ్ గౌర్, ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

రాజేందర్ కుటుంబానికి అండగా ఉంటాం

మహాదేవపూర్, సెప్టెంబర్ 20 (మనం న్యూస్) : మహాదే వపూర్ మండల బిజెపి పార్టీ కార్యదర్శి మంథ న రాజేందర్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా ఆయన కుటుంబానికి మహాదేవ పూర్ కు చెందిన, హైదరా బాద్ లో ఉంటున్న ఠాకూర్ మహేందర్ సింగ్ ఆర్థిక సహాయం అందజేసి రాజేందర్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. మృతుని ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న మహేందర్ సింగ్ చలించి వారి స్నేహితులు సంతోష్ సింగ్, మల్లికార్జున్ సహ కారం తో 75వేల రూపాయలను మహేందర్ సింగ్ తల్లిదండ్రుల చేతుల మీదుగా రాజేందర్ భార్యకు అందజేశారు.వారి కుటుంబా నికి అన్నివిధాలా ఆదుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమం లో అయిలి సంబమూర్తి. తడకల శ్రీనివాస్, కొంతం సంపత్. అభిషేక్. బల్ల శ్రవణ్ కుమార్, సంతు పాల్గొన్నారు.

ఓటుకు నోటు కేసు.. బదిలీ కుదరదు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అలాగే సీఎం రేవంత్‌కు ఊరట దక్కింది. ఈ కేసుపై సుప్రీంకోర్ట్ శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయబోమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ బదిలీ పిటిషన్‌పై విచారణను అత్యున్నత న్యాయ స్థానం ముగించింది. ఓటుకు నోటు కేసును తెలంగాణా నుంచి మధ్యప్రదేశ్‌కు బదిలీ చెయ్యాలంటూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. విచారణను సీఎం ప్రభావితం చేస్తారన్న అపోహ తప్ప ఆధారాలు లేవని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. స్పష్టమైన ఆధారాలు లేకుండా ఊహాజనితమైన అంశాలతో పిటిషన్ దాఖలు చేశారని కోర్ట్ వ్యాఖ్యానించింది. విచారణ జరుగుతున్న ఈ దశలో జగదీశ్వర్ రెడ్డి పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోచేయలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇక ఈ కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్‌కు సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. కేసుకు సంబంధించిన వివరాలను రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయవద్దని ఏసీబీని కూడా కోర్ట్ ఆదేశించింది. సీఎం, హోంమంత్రికి ఏసీబీ డీజీ రిపోర్టు చేయనక్కర్లేదని పేర్కొంది. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణకు కూడా నిరాకరించింది. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుంటే పిటిషనర్ మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం సూచించింది. ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఈ ఆదేశాలతో ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కినట్టయింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన విషయం తెలిసిందే. బెయిల్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేయడం, ఆయన క్షమాపణలు చెప్పింది విదితమే. ఆ సందర్భంగా ప్రస్తావిస్తూ సుప్రీంకోర్ట్ ఇవాళ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. తమ తీర్పులపై అభిప్రాయం చెప్పే హక్కు అందరికీ ఉంటుందని సుప్రీంకోర్ట్ పేర్కొంది. అయితే ప్రజా జీవితంలో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని ఈ సందర్భంగా హితబోధ చేసింది.

ఇజ్రాయెల్‌పై 140 రాకెట్లతో దాడి!

జెరూసలెం, సెప్టెంబరు 20: ఉత్తర ఇజ్రాయ్పై హిజ్బుల్లా రాకెట్ల వర్షం కురిపించింది. శుక్రవారం 140 రాకెట్లతో దాడి చేసింది. దక్షిణ లెబనాన్లో దాడులకు ప్రతీకారంగానే ఈ దాడులకు దిగినట్లు తెలిపింది. ఉత్తర ఇజ్రాయెల్లోని పలు మిలటరీ బ్యారెక్స్‌పై ఈ దాడులు జరిపినట్లు ప్రకటించింది. లెబనాన్ సరిహద్దుల నుంచి మూడు విడతలుగా రాకెట్లు దూసుకొచ్చిన విషయాన్ని ఇజ్రాయెల్ ఆర్మీ కూడా ధ్రువీకరించింది. ఎక్కువ శాతం రాకెట్లు మైదాన ప్రాంతాల్లో పడినట్లు తెలిపింది. మరో వైపు, లెబనోన్‌పై ఇజ్రాయెల్ విమానాలు ఎడతెరిపి లేకుండా దాడులు చేస్తున్నాయి. వైమానిక దాడుల్లో 100 రాకెట్ లాంఛర్లను ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం(ఐడీఎఫ్) ప్రకటించింది. మరోవైపు ఇజ్రాయెల్ వాయుసేన జరిపిన దాడిలో వెస్ట్బ్యాంక్లోని క్వాబాటియాలో కీలక ఉగ్ర కమాండర్ షాదీ జక్రానే హతమైనట్లు ఐడీఫ్ ప్రకటించింది. బీరుట్లో జరిపిన లక్షిత దాడుల్లో హిజ్బుల్లా అగ్ర కమాండర్ ఇబ్రహీం సహా 8మంది ఉగ్రవాదులు హతమైనట్లు తెలిపింది. కాగా, లెబనాన్లో పేజర్లు, వాకీటాకీల పేలుళ్లలో 879 మంది హిజ్బుల్లా సభ్యులు మరణించినట్లు హిజ్బుల్లా అంతర్గత నిఘా విభాగం పత్రాల ద్వారా వెల్లడైంది.

ప్రకాశం బ్యారేజీ 'స్లూయిజ్' చైన్ల మార్పు!

- కొత్తవి ఏర్పాటు చేయాలని కన్నయ్యనాయుడు సూచన
- దెబ్బతిన్న చైన్ను పరిశీలించిన బెకమ్ కంపెనీ

విజయవాడ, సెప్టెంబరు 20 (మనం న్యూస్): ప్రకాశం బ్యారేజీకి ఉన్న స్లూయిజ్ గేట్ల చైన్లను మార్చాలని జలవనరుల శాఖ అధికారులు యోచిస్తున్నారు. బ్యారేజీకి విజయవాడ వైపున ఆరు, గుంటూరు వైపున ఎనిమిది స్లూయిజ్ గేట్లు ఉన్నాయి. వాటికి ఇరువైపులా సమాంతరంగా రెండు చైన్లను బ్యారేజీపై ఉన్న మోటార్లకు అనుసంధానం చేశారు. 2019లో ప్రకాశం బ్యారేజీకి సుమారు 10 లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది. ఆ సమయంలో విజయవాడ వైపు ఉన్న స్లూయిజ్ గేట్ల చైన్లు దెబ్బతిన్నాయి. వాటిని మార్చాలని అధికారులు ప్రతిపాదనలు పంపినా అప్పటి వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. కొద్దిరోజుల క్రితం బ్యారేజీకి 11.47 లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది. ఆ సమయంలో ఐదు కార్గో బోట్లు వచ్చి బ్యారేజీ గేట్లను ఢీకొట్టాయి. ఈ క్రమంలో మూడు కౌంటర్ వెయిట్లు ధ్వంసం కాగా, వాటి స్థానంలో ఇనుప కౌంటర్ వెయిట్లు ఏర్పాటు చేశారు. కాగా, కౌంటర్ వెయిట్లు దెబ్బతిన్నప్పుడు జలవనరుల శాఖ ముఖ్యసలహాదారుడు కన్నయ్యనాయుడు బ్యారేజీ మొత్తాన్ని పరిశీలించారు. బ్యారేజీకి చేయాల్సిన మరమ్మతుల గురించి ఇంజనీరింగ్ అధికారులకు వివరించారు. అందులో భాగంగానే స్లూయిజ్ గేట్ల చైన్లు మార్చాలని సూచించారు. ప్రస్తుతం బ్యారేజీ వద్ద బోట్ల రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్న బెకమ్ కంపెనీ శుక్రవారం ఒక స్లూయిజ్ గేటుకు ఉన్న చైన్ను పరిశీలించి కొలతలు తీసుకుంది. ఈ నేపథ్యంలో త్వరలోనే అన్ని స్లూయిజ్ గేట్లకు కొత్త చైన్లు వస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఏపీ పర్యాటకంపై వియత్నాం ఆసక్తి

- విజయవాడలో 'ఏపీ-వియత్నాం టూరిజం కాన్క్లేవ్-2024'

అమరావతి, సెప్టెంబరు 20 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్, వియత్నాం మధ్య పర్యాటక, సాంస్కృతిక బదలాయింపును పెంచే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు చేపట్టామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు. విజయవాడలోని నోవాటెల్ హోటల్లో శుక్రవారం 'ఆంధ్రప్రదేశ్-వియత్నాం టూరిజం కాన్క్లేవ్-2024' నిర్వహించారు. ఐరా ఓవర్సీస్ స్టడీస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి 200 మందికిపైగా పర్యాటక ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, వియత్నాం తరఫున ఆ దేశ రాయబారి ఎన్గుయెన్ థన్హయ్ పాల్గొన్నారు. స్థానిక పర్యాటకంలో బౌద్ధరామాలు, స్మారకాలపై వియత్నాం ఆసక్తి కనబరిచింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రెండు ప్రధాన బౌద్ధ సర్క్యూట్లను అభివృద్ధి చేయాలని మంత్రి వారికి ప్రతిపాదించారు. అలాగే ఏపీలో పర్యాటకాభివృద్ధికి గల విస్తృత అవకాశాలను వివరించారు. ఎన్గుయెన్ థన్మయ్ మాట్లాడుతూ.. ఏపీలో తొలిసారి పర్యటిస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని చెప్పారు. కాగా, శుక్రవారం ఏపీటీడీసీ కార్యాలయంలో ఆయన పర్యాటక శాఖపై మంత్రి దుర్గేశ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులంతా ఐకమత్యంతో పనిచేసి పర్యాటక సంస్థ అభివృద్ధికి పాటుపడాలన్నారు. సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు.

అబద్ధం, ద్రోహం.. కాంగ్రెస్ లక్షణాలు

మొదటి పేజీతరువాయి...

భారత వ్యతిరేక ఎజెండాను ఎంచుకున్నారు. అవినీతిమయమైన పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్సే. అత్యంత అవినీతిమయమైన కుంటుంబం ఏదైనా ఉంటే అది రాచరిక కుటుంబమే (గాంధీల కుటుంబం). గణపతిని పూజించడాన్నీ వారు జీర్ణించుకోలేకపోతున్నారు. నేను గణపతిని పూజించేందుకు వెళ్తే.. తమ బుజ్జగింపు రాజకీయాల కోసం దానిపై కూడా కాంగ్రెస్ విమర్శలు చేసింది. కర్ణాటక (కాంగ్రెస్ ప్రభుత్వం)లో గణపతిని జైల్లో పెట్టారు. మరో గణపతి విగ్రహాన్ని పోలీసు జీపు ఎక్కించారు. గణపతిని ఇంతలా అవమానించినా మహారాష్ట్రలోని కాంగ్రెస్ మిత్రులు శివసేన(యూబీటీ), ఎన్సీపీ(ఎస్పీ)లు నోటికి తాళాలు వేసుకున్నాయి. వారి ద్వంద్వ రాజకీయాల పట్ల మనంగా అప్రమత్తంగా ఉండాలి. అబద్ధం, ద్రోహం అనేవి కాంగ్రెస్ హాల్‌మార్క్. ఈ పార్టీ విషయంలో మహారాష్ట్ర ప్రజలు జాగ్రత్తగా ఉండాలి' అని ప్రధాని వ్యాఖ్యానించారు.

తెలంగాణలో ఇచ్చిన హామీలేమయ్యాయి?

అన్నదాతల ఆశలను, ఆకాంక్షలను ధ్వంసం చేసిన కాంగ్రెస్ పార్టీకి మరో అవకాశం ఇవ్వద్దని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. రాజకీయాలు, అవినీతి కోసమే రైతులను వాడుకుందని దుయ్యబట్టారు. 'గత ఏడాది తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ లెక్కకు మిక్కిలిగా హామీలు గుప్పించింది. కానీ, అధికారంలోకి వచ్చాక వాటన్నింటినీ అటకెక్కించి.. తెలంగాణ సమాజానికి ద్రోహం చేసింది'' అని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఏనాడూ ప్రయత్నించలేదని విమర్శించారు. 'కళాకారులు కేవలం కళాకారులుగా ఉండిపోకూడదు. వారంతా వ్యాపార వేత్తలుగా ఎదగాలన్నది మా ఆలోచన'' అని ప్రధాని తెలిపారు.

ఆయుధాలు వీడకుంటే ఆలౌట్ ఆపరేషన్!

నక్సలైట్లు హింసను వీడి లొంగిపోవాలి

కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: నక్సల్స్ హింసను విడనాడాలని కేంద్ర హోంమంత్రి అమిత్షా పిలుపునిచ్చారు. ఆయుధాలు వీడి లొంగిపోవాలని, లేకుంటే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 55 మంది నక్సల్స్ హింస బాధితులను శుక్రవారం ఆయన ఢిల్లీలోని తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ 2026, మార్చి 31 వరకు మావోయిస్టులు తమ చివరి శ్వాస తీసుకోగలుగుతారని, అప్పటికి దేశంలో నక్సలిజం లేకుండా చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. మాట వినకుంటే నక్సల్స్ ముప్పునకు ముగింపు పలికేందుకు 'ఆలౌట్ ఆపరేషన్' చేపడతామని అమిత్షా హెచ్చరించారు. నక్సలిజం అటు దేశ ప్రజలకు, ఇటు దేశ అంతర్గత భద్రతకు ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. మావోయిస్టులకు వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్లలో భద్రతా బలగాలు గణనీయ విజయం సాధించాయని, మోదీ సర్కార్ విధానాలతో వామపక్ష తీవ్రవాద సమస్య ఇప్పుడు చత్తీస్‌గఢ్లోని కొన్ని జిల్లాలకు మాత్రమే పరిమితమైందని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టులు గతంలో నేపాల్లోని పశుపతినాథ్ నుంచి ఆంధ్రప్రదేశ్లోని తిరుపతి వరకు కారిడార్ ఏర్పాటు చేయాలని ప్లాన్ వేశారని, అయితే మోదీ ప్రభుత్వం దాన్ని ధ్వంసం చేసిందన్నారు. నక్సలైట్ల మానవ హక్కుల గురించి చెప్పేవాళ్లు.. నక్సలిజం బాధితుల హక్కుల గురించి కూడా ఆలోచన చేయాలని అమిత్షా హితవు పలికారు. ఛత్తీస్‌గఢ్లోని నక్సల్స్ హింస ప్రభావిత ప్రజల కోసం కేంద్ర హోంశాఖ మూడు నెలల్లో రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో ఒక సమగ్ర సంక్షేమ పథకాన్ని రూపొందించనున్నదని తెలిపారు.

విశ్వకర్మలకు విపణి చేరువ

ప్రపంచ మార్కెట్లో చేనేత రంగానికి గొప్ప గౌరవం దక్కేలా తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ప్రధాని తెలిపారు. విశ్వకర్మ కమ్యూనిటీలకు గత ప్రభుత్వాలు చేసింది ఏమీలేదన్నారు. కేవలం ఏడాది కాలంలో 18 రకాల వృత్తులకు చెందిన 20 లక్షల మంది పీఎం విశ్వకర్మ పథకంలో చేరారని, 8 లక్షల మంది నైపుణ్య శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా 2.5 లక్షల గ్రామపంచాయతీల్లో, 5 వేల పట్టణ స్థానిక సంస్థల్లో విశ్వకర్మ పథకం అమలవుతోందన్నారు. హస్త కళాకారులు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకునేందుకు ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్డీసీ) అందుబాటులో ఉందని తెలిపారు. కాగా, విశ్వకర్మ పథకానికి ఏడాది పూర్తైన సందర్భంగా స్మారక తపాలా బిళ్లను ప్రధాని ఆవిష్కరించారు. అమరావతిలో 1000 ఎకరాల్లో నిర్మించనున్న పీఎం మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ రీజియన్స్, అపరెల్పార్క్(పీఎం-మిత్ర)కు ప్రధాని శంకుస్థాపన చేశారు.

చొరబాటుదారులను ఉపేక్షించం: అమిత్ షా

సాహిబ్‌గంజ్, సెప్టెంబరు 20: హేమంత్ సోరెన్ ప్రభుత్వం అవినీతిమయమని కేంద్ర హోం అమిత్ షా అన్నారు. రైతులకు దన్నుగా నిలచి, ఉద్యోగావకాశాలను కల్పించే ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకోవాలని కోరారు. బీజేపీ అధికారంలోకి వస్తే జార్ఖాండ్‌లో ఒక్క చొరబాటుదారుని కూడా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. జార్ఖాండ్లో 2024 ఎన్నికలకు సంబంధించిన బీజేపీ పరివర్తన ర్యాలీని హోం మంత్రి శుక్రవారం ప్రారంభించారు. ఇక్కడి నుంచి మొదలైన పరివర్తన యాత్ర రాబోయే రోజుల్లో ప్రతి గ్రామానికి, ఇంటింటికి చేరుకుంటుందని చెప్పారు. జేఎంఎం, కాంగ్రెస్ స్థానంలో బీజేపీ ప్రభుత్వాన్ని తీసుకురావడంతోనే మార్పు జరిగినట్టు కాదని, అవినీతి ప్రభుత్వాన్ని తొలగించి, అవినీతికి అడ్డుకట్ట వేసే ప్రభుత్వాన్ని తెచ్చుకోవాలన్నారు. చొరబాటుదారుల చేతుల్లో గిరిజన యువతులు, సంస్కృతి తల్లడిల్లుతోందని అన్నారు. రైతులు, స్థానికంగా ఉపాధి కల్పించే ప్రభుత్వానికి మద్దతివ్వాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతులకు దన్నుగా నిలుస్తోందని, రైతుల ఆదాయం పెరిగేందుకు చర్యలు తీసుకుంటోందని చెప్పారు. గిరిజన యువతీ యువకులు ఉద్యోగం కోసం దేశంలోని వేరే ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

రాష్ట్రంలో చొర బాటుదారుల సమస్యను తాము పరిష్కరిస్తామని, ప్రభుత్వం మారితేనే చొర బాటుదారులను ఏరేయడం సాధ్యమని చెప్పారు. లాలూ యాదవ్, జార్ఖాండ్ ముక్తి మోర్చా, రాహుల్ బాబా (గాంధీ)లకు చొరబాటుదారులే ఓటు బ్యాంకు అని విమర్శించారు. ప్రభుత్వ మార్పునకు ప్రజలు అవకాశమిస్తే జార్ఖాండ్‌లోని ప్రతి చొరబాటుదారుని తాము వెనక్కి పంపిస్తామని హామీ ఇచ్చారు. గిరిజనుల స్థానంలో చొరబాటుదారులు పెరుగుతున్నారని, దీన్ని ఆపితీరాలని, ఆపని ఒక్క బీజేపీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ప్రతి ఏడాది ఐదు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేసిన హేమంత్ సోరెన్ ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. ఉద్యోగాలకు బదులుగా యువకులు ప్రాణాలు కోల్పోతున్నారని, ఒకటి తర్వాత ఒకటి పేపర్ లీకేజీలు చోటుచేసుకుంటున్నాయని, అవినీతి మినహాయిస్తే ఈ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. 81 మంది సభ్యులున్న జార్ఖాండ్ అసెంబ్లీకి ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి.

కాపాడాల్సిన పోలీసులే చట్టాన్ని బ్రేక్ చేశారు

- రఘురామను కస్టడీలో హింసించిందెవరో తేలాలి
- విజయ్‌పాల్‌ను ప్రశ్నిస్తేనే వాస్తవాలు తెలుస్తాయి
- సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు
- కస్టడీలోని నిందితుడి బాధ్యత దర్యాప్తు అధికారిదే
- విచారణ సందర్భంగా హైకోర్టు వ్యాఖ్యలు
- ముందస్తు బెయిల్ పిటిషన్ పై ముగిసిన వాదనలు
- తీర్పు రిజర్వ్... 24న వెల్లడిస్తామని స్పష్టీకరణ

అమరావతి, సెప్టెంబరు 20 : కస్టడీలో ఉన్న నిందితుడిని సంరక్షించాల్సిన బాధ్యత దర్యాప్తు అధికారిదేనని, నిందితుడికి కస్టడీలో ఏదైనా హాని జరిగితే వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ఆ అధికారిపైనే ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. రఘురామకృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ ఘటన జరిగిన గుంటూరు సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో పిటిషనర్ విజయ్పాల్ అడిషనల్ ఎస్పీ హోదాలో ఉన్నారని, రఘురామపై నమోదుచేసిన కేసుకు ఆయనే దర్యాప్తు అధికారి అని గుర్తు చేసింది. ఈ నేపథ్యంలో కస్టోడియల్ టార్చర్ ఆరోపణలపై వివరణ ఇచ్చుకోవాల్సిన బాధ్యత ఆయనపై ఉంటుందని వ్యాఖ్యానించింది. రఘురామ పెట్టిన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ విజయ్పాల్ వేసిన వ్యాజ్యం విచారణ సందర్భంగా జస్టిస్ వీఆర్కె కృపాసాగర్ ఈ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం జరిగిన విచారణలో ప్రాసిక్యూషన్ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండ లక్ష్మీనారాయణ హైకోర్టులో వాదనలు వినిపించారు. ''రఘురామ విషయంలో చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసులే దానిని ఉల్లంఘించారు. ఆయనను కస్టోడియల్ టార్చర్కు గురిచేసినప్పుడు పోలీసు అధికారి విజయ్పాల్ కస్టడీలో ఉన్నారు. కస్టడీలో తనను పలువురు ఉన్నతాధికారులు టార్చర్కు గురిచేశారని రఘురామ చెబుతున్న నేపథ్యంలో ఎవరి పాత్ర ఏమిటో తేల్చాల్సి ఉంది. అందుకు విజయ్పాల్ను ప్రశ్నించడం (ఇంటరాగేషన్) అవసరం. ఆ సమయంలో విజయ్పాల్ కింద పనిచేసిన అధికారులను కూడా ప్రశ్నించాల్సి ఉంది. తప్పుడు మెడికల్ రిపోర్ట్ ఇవ్వాలని డాక్టర్ను ఎవరు ప్రభావితం చేశారో తేల్చాలి. రఘురామను కస్టోడియల్ టార్చర్కు గురిచేశారని ఆర్మీ ఆసుపత్రి నివేదిక ఇచ్చినప్పటికీ సంబంధిత అధికారులపై ప్రభుత్వ యంత్రాంగం ఎలాంటి చర్యలు అప్పట్లో తీసుకోలేదు. తనను చంపుతారనే భయంతో రఘురామ ఆ సమయంలో ఫిర్యాదు చేయలేదు. ప్రభుత్వం మారిన తర్వాత కేసు పెట్టారు. ఈ వ్యవహారంలో విజయ్పాల్ దర్యాప్తునకు సహకరించడం లేదు. ముందస్తు బెయిల్ పొందేందుకు ఆయన అనర్హుడు'' అని తెలిపారు. పిటిషన్ను కొట్టివేయాలని కోరారు. పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది వీరారెడ్డి వాదనలు వినిపించారు. ' 'ఘటన జరిగిన మూడేళ్ల తర్వాత రఘురామ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కస్టడీలో ఉండగా ఎవరు దాడి చేశారనేది రఘురామకు అవగాహన ఉంది. అప్పుడే పోలీసులకు ఫిర్యాదు చేయకుండా తనకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడిన తర్వాత కేసు పెట్టారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదులో పిటిషన్పై నిర్దిష్టమైన ఆరోపణలు లేవు. కస్టోడియల్ టార్చర్ వ్యవహారంలో పిటిషనర్కు ఎలాంటి పాత్ర లేదు. పిటిషనర్కు ప్రస్తుతం 63 ఏళ్లు. అనేక ఆరోగ్యసమస్యలతో బాధపడుతున్నారు. దర్యాప్తుకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారు. ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు ఎలాంటి షరతులు విధించినా అభ్యంతరం లేదు'' అని తెలిపారు. రఘురామ తరఫు న్యాయవాది పీవీజీ ఉమ్మేశ్చంద్ర వాదనలు వినిపించారు. ''తన కస్టడీలో ఉన్న నిందితుడిని చిత్రహింసలకు గురిచేస్తే, అందులో తన పాత్రలేదని పిటిషనర్ తప్పించుకోలేరు. ఓ ఎంపీ (అప్పటి)పై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవాలి. రఘురామను చిత్రహింసలకు గురిచేయడంలో పోలీసు ఉన్నతాధికారుల పాత్ర ఉంది. ఈ ఘటనపై మేజిస్ట్రేట్ వద్ద పైవేటు ఫిర్యాదు చేసినప్పటికీ, తిరిగి ఆ కేసును పోలీసులే విచారించాలి. ఈ నేపథ్యంలోనే న్యాయం కోసం ప్రభుత్వం మారిన తర్వాత రఘురామ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పిటిషనర్కు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే తప్పుడు సంకేతాలు వెళ్తాయి. పిటిషన్ను కొట్టివేయాలి'' అని కోరారు. ఇరువైపుల వాదనలు ముగియడంతో న్యాయమూర్తి తీర్పు రిజర్వ్ చేశారు. ఈ నెల 24న నిర్ణయం వెల్లడిస్తామన్నారు.

లోయలోకి జారిపడ్డ బస్సు

ముగ్గురు జవాన్ల మృతి

శ్రీనగర్, సెప్టెంబర్ 20: జమ్మూకశ్మీర్ లోని బుద్గాం జిల్లాలో శుక్రవారంనాడు ఘోర బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. పుల్వామా నుంచి బుద్గాం వెళ్తున్న బస్సు ప్రమాదవశాత్తూ కింద నున్న లోయలోకి జారిపడటంతో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు సరిహద్దు భద్రతా దళ జవాన్లు మృతి చెందారు. మరో 26 మంది గాయపడ్డారు. రెండో విడత అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా బస్సులో వీరంతా వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు తెలిసింది. సమాచారం తెలిసిన వెంటనే రెస్క్యూ బృందాలు వెంటనే రంగంలోకి దిగాయి. క్షతగాత్రులను హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తున్నారు.

కేజ్రీవాల్‌ను గెలిపించకుంటే ఢిల్లీలో విద్యుత్ ఛార్జీలు పెరుగుతాయి: అతిషి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం రాకుండా, విద్యుత్ ఛార్జీలు పెరగకుండా ఉండాలంటే అరవింద్ కేజ్రీవాల్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ నేత, కాబోయే ముఖ్యమంత్రి అతిషి అన్నారు. కాగా రానున్న నాలుగు నెలల పాటు విద్యుత్ ఛార్జీలు పెరగకుండా తాను చూసుకుంటానన్నారు. బిజెపి అధికారంలో ఉన్న ఉత్తర ప్రదేశ్లో అత్యధికంగా విద్యుత్ ఛార్జీలు ఉన్నాయన్నారు. కేజ్రీవాల్‌ను ఎన్నుకోవడం ద్వారా ఢిల్లీలో విద్యుత్ ఛార్జీల పెరుగుదలను నివారించవచ్చన్నారు. కేజ్రీవాల్ను ఎన్నుకోకపోతే యూపీలో చోటు చేసుకున్న పరిస్థితులే ఇక్కడా సంభవిస్తాయన్నారు. బిజెపి అధికారంలో ఉన్నయూపీలో రోజుకు 8 గంటలు విద్యుత్ కోతలు విధిస్తున్నారన్నారు. ఈ విద్యుత్ కోతలు రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో కాదని, నోయిడా, గ్రేటర్ నోయిడా, ఘాజియాబాద్‌లలో విధిస్తున్నారని తెలిపారు.

ముస్లింలు ఎక్కువుంటే పాకిస్థానా?

మీ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వండి

కర్ణాటక హైకోర్టు జడ్జికి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: ఓ కేసు విచారణ సందర్భంగా కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వేదవ్యాసాచార్ శ్రీశానంద చేసిన వ్యాఖ్యలను శుక్రవారం సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. దీనిపై నివేదిక సమర్పించాలని ఆ హైకోర్టును ఆదేశించింది. యజమాని-అద్దెదారు మధ్య తలెత్తిన వివాదంపై విచారణ జరిపే సమయంలో బెంగళూరులోని ముస్లిం మెజార్టీ ప్రాంతాన్ని పాకిస్థాన్గా అభివర్ణించారు. మరో సందర్భంలో ఆ కేసును వాదించిన మహిళా న్యాయవాదిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారు. ''ఎదుటి పక్షం గురించి ఆమెకు చాలా తెలిసినట్టుంది. ఎంతగా అంటే వారి లోదుస్తుల రంగు కూడా చెప్పేటంతగా...'' అని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యల వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారడంతో సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ స్పందించారు. రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్టును ఆదేశించారు. దీనిపై ఆయన ఆధ్వర్యంలోని అయిదుగురు సభ్యుల ధర్మాసనం కూడా విచారణ జరిపింది. కేసుల విచారణ సందర్భంగా న్యాయమూర్తులు చేసే వ్యాఖ్యలపై తక్షణమే మార్గదర్శకాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది.

చరిత్ర సృష్టించిన యశస్వీ..

అంతర్జాతీయ క్రికెట్‌లో సంచలనంగా మారిన భారత యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ మరో ఘనత సాధించాడు. చిన్నవయసులోనూ 'థౌంజడ్వాలా'గా రికార్డు నెలకొల్పిన ఈ చిచ్చరపిడుగు టెస్టుల్లో సునీల్ గవాస్కర్ సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ వంటి భారత దిగ్గజ క్రికెటర్లకు సైతం సాధ్యంకాని రికార్డు సృష్టించాడు. విధ్వంసక ఇన్నింగ్స్‌లతో అలరించే ఈ యంగ్‌స్టార్ తొలి 10 మ్యాచుల్లో అత్యధిక పరుగుల వీరుడిగా అవతరించాడు. తద్వారా 147 ఏండ్ల సుదీర్ఘ ఫార్మాట్ చరిత్రలో ఈ ఘనతకు చేరువైన భారత ఆటగాడిగా నిలిచాడు. చెపాక్ స్టేడియంలో బంగ్లాదేశ్‌పై తొలి ఇన్నింగ్స్‌లో 56, రెండో ఇన్నింగ్స్‌లో 10 రన్స్ చేసిన యశస్వీ ప్రస్తుతం ఖాతాలో 1,094 పరుగులు ఉన్నాయి. లెజెండరీ ఆటగాడు సునీల్ గవాస్కర్ 978 పరుగులతో రెండో స్థానంలో, వినోద్ కాంబ్లీ 937 పరుగులతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు.

రెండో భారత క్రికెటర్‌గా

ఈ ఏడాది ఆరంభంలో ఇంగ్లండ్ సిరీస్‌లో దంచికొట్టిన యశస్వీ టెస్టుల్లో 1,000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. ధర్మశాల టెస్టులో షోయబ్ బషీర్ బౌలింగ్‌లో బౌండరీ బాది యశస్వీ ఈ మైలురాయికి చేరువయ్యాడు. దాంతో, తక్కువ ఇన్నింగ్స్‌లోనే వెయ్యి పరుగులు బాదిన రెండో భారత క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు. ఈ చిచ్చరపిడుగు 16 ఇన్నింగ్స్‌లో ఈ ఫీట్ సాధించగా.. మాజీ ఆటగాడు వినోద్ కాంబ్లీ 14 ఇన్నింగ్స్‌లోనే వెయ్యి రన్స్ కొట్టాడు. 18 ఇన్నింగ్స్లో వెయ్యి పరుగులు కొట్టిన ఛతేశ్వర్ పూజారా మూడో స్థానానికి పడిపోయాడు. అంతేకాదు బ్యాటింగ్ యావరేజ్లోనూ యశస్వీ రికార్డులు బ్రేక్ చేశాడు.

సగటులోనూ సూపర్

వినోద్ కాంబ్లీ 83.33 సగటుతో టాప్‌లో నిలవగా.. యశస్వీ 71.43 సగటుతో మూడో స్థానం దక్కించుకున్నాడు. ఆసీస్ దిగ్గజం డాన్ బ్రాడ్మన్ 7 మ్యాచుల్లోనే ఈ మైలురాయికు చేరుకోగా.. యశస్వీ 9 వ మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. ఎవర్టన్ వీకెస్, హెర్‌బెర్ట్ సట్‌క్లిఫె, జార్జ్ హెడ్లేలు 9 మ్యాచుల్లో వెయ్యి రన్స్ కొట్టారు. అత్యంత చిన్నవయసులోనే టెస్టుల్లో వెయ్యి రన్స్ కొట్టిన యశస్వీ.. మాజీ ఆటగాడు దిలీప్ వెంగ్సర్కార్ రికార్డు బ్రేక్ చేశాడు. సచిన్ 19 ఏండ్ల 217 రోజుల్లో వెయ్యి పరుగులు చేసి టాప్‌లో ఉన్నాడు. యశస్వీ 22 ఏండ్ల 70 రోజుల్లో వెయ్యి రన్స్ చేసిన నాలుగో ఆటగాడిగా నిలిచాడు. భారత దిగ్గజం కపిల్ దేవ్ 21 ఏండ్ల 27 రోజుల్లో ఈ ఫీట్ సాధించాడు.

అశ్విన్‌కు ఆ అవసరం లేదు

టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు సలహాలు అవసరం లేదని స్టార్ ఆల్రౌండర్ రవీంద్ర జడేజా అన్నాడు. బంగ్లాదేశ్‌తో తొలి టెస్ట్‌లో అశ్విన్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడని, అతనికి తానేం సలహాలు ఇవ్వలేదని స్పష్టం చేశాడు. రెండో రోజు ఆట అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన రవీంద్ర జడేజా.. సెంచరీ చేజార్చుకోవడం ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇలా జరగడం ఆటలో సహజమేనని పేర్కొన్నాడు. 'ఈ రోజు త్వరగా ఔటయ్యాను. ఇదంతా ఆటలో సహజమే. రెండో ఇన్నింగ్స్‌లో మేం మంచి స్కోర్ చేయాలి. నా బౌలింగ్ పట్ల సంతోషంగా ఉన్నాను. నేను 300 టెస్ట్ వికెట్ల మైలురాయి అందుకునేందుకు ఈ మ్యాచ్ చక్కటి అవకాశం. మా ఆధిక్యానికి మేం 120-150 పరుగులు జత చేయాల్సి ఉంది. ఆ తర్వాత వీలైనంత త్వరగా వికెట్లు తీయాలి. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంది. అలాగే పేసర్లకు సహకరిస్తోంది. ఆడ్ బాల్ సీమ్ అవుతుంది. ఫాస్ట్ బౌలర్లు తమ వెన్ను వంచి బౌలింగ్ చేస్తే వికెట్లు దక్కుతాయి. రవిచంద్రన్ అశ్విన్‌కు ఎవరీ సలహాలు అవసరం లేదు. మనం ఎలాంటి తప్పిదాలు చేయవద్దని మాత్రమే అతనితో చెప్పా. ఎందుకంటే పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో పాటు మనం మంచి బ్యాటింగ్ చేస్తున్నామని వివరించా. సింగిల్స్ తీయడంపై ఫోకస్ పెడుదామని తెలిపా. ఎక్కువగా పరుగెత్తకుండా చూసుకుంటానని చెప్పా. అతనితో కలిసి నేను చాలా మ్యాచ్లు ఆడాను. సొంతమైదానంలో అసాధారణమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ వికెట్లో ఫాస్ట్ బౌలర్స్‌తో పాటు స్పిన్నర్లకు సహకారం లభిస్తోంది. ఆడ్ బాల్ స్పిన్ అవ్వడంతో పాటు తక్కువ ఎత్తులో వస్తుంది.'అని జడేజా చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌పై భారత్ పట్టు బిగించింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 23 ఓవర్లలో 3 వికెట్లకు 81 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్(10), రోహిత్ శర్మ(5), విరాట్ కోహ్లీ(17) విఫలమైనా.. శుభ్మన్ గిల్(33 బ్యాటింగ్), రిషభ్ పంత్(12 బ్యాటింగ్) మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడారు. బంగ్లాదేశ్ బౌలర్లలో టాస్కిన్ అహ్మద్, నహిద్ రాణా, మెహ్దీ హసన్ మీరాజ్ తలో వికెట్ తీసారు. ప్రస్తుతం భారత్ ఆధిక్యం 308 పరుగులకు చేరింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌ల్లో 376 పరుగులకు ఆలౌటైంది. ఓవర్‌నైట్ స్కోర్‌కు 37 పరుగులు మాత్రమే జోడించింది. అశ్విన్(113) సెంచరీతో రాణించగా.. జడేజా(86) సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. అనంతరం బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లలో బుమ్రా(4/50) నాలుగు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్(2/30), ఆకాశ్ దీప్(2/19), రవీంద్ర జడేజా(2/19) రెండేసి వికెట్లు పడగొట్టారు.

బంగ్లాదేశ్ భరతం పట్టిన బుమ్రా..

సొంతగడ్డపై తమకు తిరుగులేదని టీమిండియామరోసారి చాటింది. పర్యాటక బంగ్లాదేశను హడలెత్తిస్తూ చెపాక్ టెస్టులో పట్టు బిగించింది. మూడొందల ఆధిక్యంతో బంగ్లాను ఒత్తిడిలోకి నెట్టింది. తొలి రోజు రవిచంద్రన్ అశ్విన్(113), రవీంద్ర జడేజా(86)ల అద్భుత పోరాటంతో కోలుకున్న భారత్.. రెండో రోజు బంగ్లాదేశ్ భరతం పట్టింది. యార్కర్ కింగ్ జస్ప్రీత్ బుమ్రా(4/50) ధాటికి చిగురుటాకలా వణికిన బంగ్లా 149 పరుగులకే కుప్పకూలింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో భారత్ మూడు వికెట్ల నష్టానికి 81 రన్స్ కొట్టింది. ఓవర్ నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆట కొనసాగించిన భారత్ తొలి సెషన్‌లోనే ఆలౌటయ్యింది. తస్కిన్ అహ్మద్(3/55) మూడు వికెట్లతో రాణించి బంగ్లాకు బ్రేకిచ్చాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌ను ధాటిగా ఆరంభించిన భారత్ను తస్కిన్ మరోసారి దెబ్బకొట్టాడు. కెప్టెన్ రోహిత్ శర్మ (5)ను స్వల్ప స్కోర్కే ఔట్ చేశాడు. క్రీజులో కుదురుకున్నట్టే కనిపించిన యశస్వీ జైస్వాల్(10)ను నహిద్ రానా ఆఫ్ సైడ్ బంతితో బోల్తా కొట్టించాడు. ఆ కాసేపటికే విరాట్ కోహ్లీ(17)ను హెహిదీ హసన్ మిరాజ్ ఎల్బీగా వెనక్కి పంపాడు. మూడు వికెట్లు పడిన దశలో శుభ్మన్ గిల్ (33 నాటౌట్), రిషభ్ పంత్(12 నాటౌట్)లు ఆచితూచి ఆడారు. రెండో రోజు ఆట ముగిసే సరికి నాలుగో వికెట్కు 14 పరుగులు జోడించారు.

బుమ్రా, ఆకాశ్ జోరు

చెపాక్ స్టేడియంలో భారత బౌలర్ల ధాటికి బంగ్లాదేశ్ విలవిలలాడింది. టీమిండియా పేసర్ల విజృంభణకు నిలువలేక ఒకటిన్నర సెషన్‌లోనే చాప చుట్టేసింది. జస్ప్రీత్ బుమ్రా(4/50), మహ్మద్ సిరాజ్(2/30) బుల్లెట్ బంతులను ఎదుర్కోలేక 149 పరుగులకు ఆలౌటయ్యింది. దాంతో, టీమిండియాకు 227 పరుగుల ఆధిక్యం లభించింది. తొలి ఇన్నింగ్స్‌లో రోహిత్ సేన 376 పరుగులు కొట్టిన విషయం తెలిసిందే.

చరిత్ర సృష్టించిన అశ్విన్.. 36 ఏళ్ల రికార్డ్ బద్దలు!

టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌ల్లో సెంచరీతో సత్తా చాటిన అశ్విన్.. సుదీర్ఘ ఫార్మాట్‌లో 6వ శతకాన్ని అందుకున్నాడు. అంతేకాకుండా చెన్నై వేదికగా వరుసగా రెండో సెంచరీ నమోదు చేశాడు. ఇదే వేదికపై అశ్విన్ నాలుగు సార్లు ఐదు వికెట్ల ఘనతలను అందుకున్నాడు. ఈ క్రమంలోనే అతను 36 ఏళ్ల రికార్డ్‌ను బద్దలు కొట్టాడు. చెన్నై వేదికగా రెండు శతకాలతో పాటు అత్యధిక సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్న క్రికెటర్‌గా అశ్విన్ నిలిచాడు. ఈ క్రమంలో దిగ్గజ కెప్టెన్ కపిల్ దేవ్ రికార్డ్‌ను అశ్విన్ అధిగమించాడు. 1988లో వెస్టిండీస్‌తో చెన్నై వేదికగా జరిగిన మ్యాచ్‌లో శతకం సాధించిన కపిల్ దేవ్.. ఈ వికెట్‌పై రెండు శతకాలతో పాటు రెండు సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్న బౌలర్‌గా రికార్డుకెక్కాడు. గత 36 ఏళ్లుగా ఈ రికార్డు చెక్కుచెదరకుండా ఉంది. కానీ తాజాగా అశ్విన్ సెంచరీతో అధిగమించాడు. ఓకే వేదికగా మల్టిపుల్ ఐదు వికెట్ల ఘనతతో పాటు సెంచరీలు నమోదు చేసిన నాలుగో క్రికెటర్‌గా అశ్విన్ నిలిచాడు. ఈ జాబితాలో కపిల్ దేవ్, ఇయామ్ బోతమ్, క్రిస్ కైర్న్స్, గారీ సోబెర్స్ ఉన్నారు.

కపిల్ దేవ్ -చెన్నై(2 శతకాలు, రెండు సార్లు ఐదు వికెట్ల ఘనత)

ఇయాన్ బోతమ్-లీడ్స్(2 శతకాలు, మూడు సార్లు ఐదు వికెట్ల ఘనత)

క్రిస్ కైర్న్స్-ఆక్లాండ్(2 శతకాలు, రెండు సార్లు ఐదు వికెట్ల ఘనత)

గారీ సోబెర్స్-లీడ్స్(2 శతకాలు, రెండు సార్లు ఐదు వికెట్ల ఘనత)

అశ్విన్-చెన్నై(2 శతకాలు, నాలుగు సార్లు ఐదు వికెట్ల ఘనత)

తొలి ప్లేయర్‌గా అశ్విన్ రికార్డ్..

క్రికెట్ చరిత్రలోనే 20 సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు, 30 సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్న తొలి ప్లేయర్‌గా అశ్విన్ నిలిచాడు.

శ్రీవారి లడ్డు వివాదంపై స్పందించిన ప్రణీత

ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన వార్త ఏదైనా ఉంది అంటే అది తిరుపతి లడ్డు వివాదం అని చెప్పకతప్పదు. తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో స్వచ్ఛమైన నెయ్యికి బదులు జంతువుల నూనెలను వాడారని వచ్చిన నివేదికలు భక్తుల్లో ఆగ్రహానికి కారణమవుతోంది. పవిత్రమైన తిరుపతి శ్రీవారి లడ్డూను కల్తీ చేయడంతో మహా పాపానికి పాల్పడిన నీచులను శిక్షించాలని భక్తులతో పాటు నెటిజన్‌లు ఏపీ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అయితే ఈ ఘటనపై పవన్ నటించిన అత్తారింటికి దారేది హీరోయిన్ ప్రణీత సుభాష్ కూడా తాజాగా ఎక్స్ వేదికగా స్పందించింది. శ్రీవారి లడ్డూ తయారీలో జంతువుల కొవ్వులు వినియోగిస్తున్నారనే వార్తలు వస్తుండటం చాలా భాదాకరం. శ్రీవారి విషయంలో ఇలా జరగడం ఎంతో దారుణంగా ఉంది. ఇలాంటి పని చేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. ఇది శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులకు నిజంగా కలలో కూడా ఊహించలేని పరిణామం అంటూ ప్రణీత సుభాష్ రాసుకోచ్చింది. మరోవైపు ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. ఈ ఘటనపై తీవ్రంగా విచారం వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆలయాల్లో జరిగే అంశాల పర్యవేక్షణకు జాతీయస్థాయిలో సనాతన ధర్మరక్షణ బోర్డు ఏర్పాటు చేయాల్సిన సమయం వచ్చిందని అభిప్రాయపడ్డారు. సనాతన ధర్మానికి ఏ రూపంలో ముప్పు వచ్చినా మనమంతా కలిసి నిర్మూలించాలని పిలుపునిచ్చారు.

శరీరాకృతి విషయంలో సమస్యలు ఎదుర్కొన్నా

2012లో విడుదలైన 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్'తో నటిగా తెరంగేట్రం చేశారు అలియాభట్. బాలీవుడ్ చిత్ర దర్శకుడు మహేశ్‌భట్ కుమార్తెగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఆమె.. కెరీర్ పరంగా ఎన్నో జయాపజయాలు ఎదుర్కొని ప్రస్తుతం స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న సమస్యల గురించి మాట్లాడారు. ''సాధారణంగా నేను కాస్త బొద్దుగా ఉండేదాన్ని. నా లుక్స్ విషయంలో ఎప్పుడూ బాధ పడలేదు. కానీ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టాక నేను ఎంతో మారాల్సి వచ్చింది. శరీరాకృతి విషయంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నా. బరువు తగ్గడం కోసం తీవ్రంగా శ్రమించా. 'అలియా.. డైటింగ్ ఇక ఆపేయ్. ప్రశాంతంగా ఉండు. నీకు నచ్చిన ఆహారం తిను' అని స్నేహితులు తరచూ చెబుతుండేవారు. కానీ నేను మాత్రం వారి మాట అస్సలు పట్టించుకోలేదు. ఏది ఏమైనా బరువు విషయంలో కంట్రోల్‌గా ఉండాలని నిర్ణయించుకున్నా. ఆమేరకు కష్టపడుతూనే ఉన్నా. ప్రెగ్నెంట్‌గా ఉన్నప్పుడు శరీరాకృతి విషయంలో నా ఆలోచన పూర్తిగా మారింది. నా లుక్‌ను నేను ఎప్పటికీ విమర్శించకూడదని అర్థమైంది'' అని అలియా చెప్పారు.

మెగాస్టార్ చిరంజీవికి అక్కినేని జాతీయ అవార్డు..

మెగాస్టార్ చిరంజీవికి అక్కినేని జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. అక్టోబర్ 28న అవార్డు ప్రదాన కార్యక్రమం జరుగనున్నది. ఈ కార్యక్రమానికి ప్రముఖ బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ ముఖ్య అతిథిగా హాజరై చిరంజీవికి అవార్డును అందజేయనున్నారు. ఈ విషయాన్ని నటుడు అక్కినేని నాగార్జున ప్రకటించారు. శుక్రవారం అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో వేడుకలు నిర్వహించారు. ఆర్కే సినీ ప్లెక్స్‌లో ఏఎన్నార్ శత జయంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమానికి నాగార్జునతో పాటు కుటుంబ సభ్యులు, ప్రముఖ దర్శకుడు రాఘవేంద్ర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ తన తండ్రి నాగేశ్వరరావు నవ్వుతూ జీవించడం నేర్పించారన్నారు. ఈ వారాంతంలో ఫిల్మ్ ఫెస్టివల్ జరుగుతోందని.. అన్నపూర్ణ స్టూడియోలో అభిమానులు రక్తదానం చేశారన్నారు. అభిమానుల ఆదరణ మా కుటుంబం ఎప్పుడూ మరిచిపోదన్నారు. రెండేళ్లకోసారి ఏఎన్నారర్ అవార్డులు ఇస్తున్నామని.. ఈ సారి చిరంజీవికి ఇవ్వాలని నిర్ణయించుకున్నామ న్నారు. అక్టోబర్ 28న అవార్డు ప్రదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

అక్కినేనితో ప్రత్యేక అనుబంధం.. గుర్తు చేసుకున్న చిరు..

అక్కినేని శత జయంతి సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి ఆయనను స్మరించుకున్నారు. ఆల్ టైమ్ గ్రేట్ నటుల్లో ఒకరైన నాగేశ్వరరావుని ఆయన శత జయంతి రోజున స్మరించుకుందామన్నారు. నాగేశ్వరరావు నటనా మేధావి అన్న ఆయన.. అద్భుతమైన నటనా ప్రదర్శనలు తెలుగు ప్రేక్షకుల హృదయాలలో నిలిచిపోయాయరన్నారు. సినీ పరిశ్రమకు ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. మెకానిక్ అల్లుడు సినిమాలో ఆయనతో కలిసి నటించే అవకాశం, అదృష్టం తనకు దక్కిందన్నారు. ఆయనతో గడిపిన క్షణాలు, ఆయన అద్భుత జ్ఞాపకాలను ఎప్పటికీ గౌరవిస్తానని మెగాస్టార్.. నాగేశ్వరరావుతో కలిసి ఉన్న ఫొటోను అభిమానులతో పంచుకున్నారు.

ఒకే గదిలో 50 మంది..



'యానిమల్' తో దేశవ్యాప్తంగా గుర్తింపు సొంతం చేసుకున్నారు నటి త్రిప్తి డిమ్రి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె కెరీర్ తొలినాళ్లను గుర్తు చేసుకున్నారు. కెరీర్ ఆరంభంలో తాను ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నానని చెప్పారు. నటిగా మారాలనుకున్నప్పుడు.. ఇంట్లో వాళ్లు ప్రోత్సహించిన ప్పటికీ చుట్టుపక్కల వాళ్లు, బంధువులు ఇష్టం వచ్చిన మాటలతో తన తల్లిదండ్రులను భయపెట్టారని తెలిపారు. ''మాది ఉత్తరాఖండ్. కొన్ని కారణాల వల్ల మా కుటుంబం దిల్లీలో సెటిల్ అయింది. నేను పుట్టి, పెరిగిందంతా దిల్లీలోనే. చిన్నతనం నుంచి నాకు యాక్టింగ్‌పై ఆసక్తి ఉండేది. నటి కావాలని నిర్ణయించుకున్నప్పుడు ఇంట్లో వాళ్లు కాస్త కంగారుపడ్డారు. ధైర్యం చేసి ముంబయి వచ్చా. ఆ సమయంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నా. ఒకే గదిలో సుమారు 50 మంది ఉండేవాళ్లం. ప్రతిరోజూ వర్క్ కోసం ప్రయత్నాలు చేసేదాన్ని. చేతిలో అవకాశాల్లేక బాధపడిన క్షణాలూ ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో నమ్మకం కూడా కోల్పోయా. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తట్టుకోవాలని నిర్ణయించుకున్నా. తల్లిదండ్రుల వద్దకు తిరిగి వెళ్లకూడదనుకున్నా. చివరకు హీరోయిన్‌గా 'లైలా మజ్ను'తో మంచి పేరు సొంతం చేసుకున్నా'' అని త్రిప్తి డిమ్రి తెలిపారు.

Printed and Published by **VUPPARI RAMESH KUMAR** on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, **EDITOR: VUPPARI RAMESH KUMAR**. **RNI Reg No.TELTEL/2016/72952**.